## బయ్యారం ట్రాఫిక్ సమస్య తీరేదెన్నాడో....!




PCW తెలుగు దినపత్రిక
PCW News Broadcasting PVT Ltd

## విహార యాత్రల పోస్టర్ విడుదల




Published from Hyderabad, circulated to:Hyderabad, Nalgonda, Khammam, Rangareddy, Sangareddy, Warangal, Mbnr, Kurnool, Kadapa, Amaravathi,Krishna

హైదరాబాద్ సంపుటి : 02 సంచిక - 163 ఎడిటర్: నయీంపాషా పేజీలు - 09 రూ - 03/- మంగళవారం 10 జూన్ 2025


## కొత్త మంత్రులకు శాఖల
# కేటాయింపు

- శాఖల పునర్వ్యవస్తీకరణ కూడా చేపట్టే అవకాశం
- అసమ్మతి రాగాన్ని అధిష్టానం ముందుంచే యత్నం
- అధిష్టానం పెద్దల అనుమతి కోసం ఢిల్లీకి సిఎం



**హైదరాబాద్,జూన్ 9(పిసిడబ్ల్యు న్యూస్):** మంత్రివర్గ విస్తరణ చేసినా వారికి శాఖల కేటాయింపు కోసం మరోమారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీ పెద్దలను కలువను న్నారు. సొంతంగా శాఖల కేటాయింపు చేసుకునే స్వేచ్ఛ కాంగ్రెస్‌లో ముఖ్యమంత్రులకు లేదు. అందుకే రాహుల్ బృందాన్ని కలిసి చర్చించాల్సి ఉంది. ఈ క్రమంలో కొత్తగా కేబినెట్‌లోకి తీసుకున్న మంత్రుల శాఖల కేటాయింపుపై ఆయన అధిష్టానంతో చర్చించ నున్నట్లు సమాచారం. ఇందుకోసం సిఎం ఢిల్లీ పర్యటన అనివార్యం అయ్యింది. అలాగే పార్టీ కార్యవర్గ విస్తరణపై చర్చించనున్నట్లు తెలియవచ్చింది. స్థానిక సంస్థల ఎన్నికల ముందు ఎస్సీ వర్గీకరణ, బీసీ కులగణనపై భారీ బహిరంగ సభలు పెట్టాలని కాంగ్రెస్ నిర్ణయించింది. దీనికి సంబంధించి సభల తేదీలను ఫైనల్ చేసే అవకాశం ఉన్నట్లు సమాచారం. దీనికితోడు మంత్రివర్గంలో చోటు కోసం యత్నించి విఫలం అయిన వారి నిరసనలపైనా చర్చించనున్నట్లు సమాచారం. రాష్ట్ర మంత్రివర్గంలో కొత్తగా చోటు దక్కించుకున్న ముగ్గురికి నేడో, రేపో శాఖలు కేటాయించే అవకాశం ఉందని ప్రభుత్వ వర్గాలు వెల్లడించాయి. ఆదివారం పొద్దు పోయాక కొత్త మంత్రులకు శాఖలు కేటాయిస్తారనే ప్రచారం సాగింది. సామాజిక మాధ్యమాల్లో వారికి ఏయే శాఖలు కేటాయిస్తారో కూడా ప్రచారం జరిగింది. అయితే ప్రభుత్వం మాత్రం ఆయా మంత్రులకు శాఖల కేటాయి ంపుపై సోమవారం లేదా మంగళవారం ప్రకటించే అవకాశం ఉన్నట్లు తెలిసింది. మిగతావి 2లో

## మోదీ 11 ఏళ్ల పాలనను
# స్వర్ణయుగం

- ఆర్థిక పునరుద్ధరణ,జాతీయ భద్రతకు పెద్దపీట
- స్వయం సమృద్ధి దిశగా దేశం శీఘ్రంగా పురోగమిస్తోంది
- మోడీ పాలనపై హోంమంత్రి అమిత్ షా వెల్లడి



**న్యూఢిల్లీ,జూన్ 9(పిసిడబ్ల్యు న్యూస్):** ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో 11 ఏళ్ల పాలనను స్వర్ణయుగంతో కేంద్ర హోంమంత్రి అమిత్‌షా పోల్చారు. చెక్కుచెదరని సంకల్పం, అవిశ్రాంత కృషి, ప్రజాసేవ పట్ల అంకిత భావంతో కూడిన స్వర్ణయుగంగా మోదీ పాలనను పేర్కొన్నారు. మోదీ ప్రభుత్వం మూడోసారి బాధ్యతలు చేపట్టి ఏడాది పూర్తయిన సందర్భంగా అమిత్‌షా సామాజిక మాధ్యమం ఎక్స్‌లో మిగతావి 2లో

## నిబంధనల మేరకే
# కాళేశ్వరం నిర్మాణం

- కేబినేట్ ఆమోదంతోనే నిర్మాణానికి ఆమోదం
- సిడబ్ల్యుసి, మహారాష్ట్ర అభ్యంతరాలతో మేడిగడ్డకు మార్పు
- సమిష్టి నిర్ణయంతోనే మేడిగడ్డ నిర్మాణం
- అధికారులు, నిపుణులతో చర్చించాకే కార్యాచరణ
- కమిషన్ ముందు హరీష్ రావు వాంఙ్మూలం
- ఆధారాలు కూడా సమర్పించానని మీడియాకు వెల్లడి



**హైదరాబాద్,జూన్ 9(పిసిడబ్ల్యు న్యూస్):** మంత్రివర్గం ఆమోదంతోనే అన్ని బ్యారేజీల నిర్మాణం జరిగిందని చెప్పారు. తమ్మిడిహట్టి వద్ద నీటి లభ్యత సమస్య వల్లే రీడిజైనింగ్ చేసినట్లు కమిషన్‌కు తెలిపినట్లు హరీష్ రావు చెప్పారు. వాప్కోస్ ద్వారా సర్వే చేయించిన తర్వాతే ప్రాజెక్టు స్థలం మారిందని తెలిపారు. మేడిగడ్డ నుంచి ఎల్లంపల్లికి నేరుగా నీరు తరలించవద్దని మాత్రమే విశ్రాంత ఇంజినీర్లు మిగతావి 2లో



## బస్ పాస్‌దారుకుల
# ఆర్టీసీ షాక్

- భారీగా పెరిగిన పాస్ ధరలు

**హైదరాబాద్,9(పిసిడబ్ల్యు న్యూస్):** ప్రయాణికులకు తెలంగాణ ఆర్టీసీ బిగ్ షాక్ ఇచ్చింది. బస్ పాస్ ఛార్జీలను పెంచింది. బస్ పాస్ ఛార్జీలను 20 శాతం మేర పెంచుతూ టీజీఎస్‌ఆర్టీసీ సోమవారం కీలక నిర్ణయం తీసుకుంది. సాధారణ ప్రజలతోపాటు- స్టూడెంట్ పాస్ ధరలను సైతం పెంచింది. ప్రస్తుతం ఆర్డినరీ బస్ పాస్ నెలకు రూ.1,150 ఉండగా.. దానిని రూ. 1,400కు పెంచింది. అలాగే మిగతావి 2లో

## ప్రభాకర్ రావు స్టేట్‌మెంట్
# బయటపెట్టాలి

- ఎందరో కార్యకర్తల ఉసురు పోసుకున్న దుర్మార్గుడు
- జడ్జిలతో సహా ఎందరో ఫోన్లు ట్యాప్ చేసిన నీచుడు
- ప్రభాకర్ రావుకు అమెరికాలో కెసిఆర్ కుటుంబం కౌన్సింలింగ్
- కాంగ్రెస్ పాలనలో ఒక్క అవినీతి కేసు కూడా గట్టెక్కడం లేదు
- కేంద్ర హోంశాఖ సహాయమంత్రి బండి సంజయ్



**హైదరాబాద్,జూన్ 9(పిసిడబ్ల్యు న్యూస్):** మాజీ ఐపీఎస్, మాజీ ఇంటెలిజెన్స్ చీఫ్ ప్రభాకర్‌రావు .. నీచుడు, అతను మామూలోడు కాదు, ఎంతో మంది ఉసురుపోసుకున్నాడని కేంద్ర హోంశాఖ సహాయమంత్రి బండి సంజయ్ తీవ్ర స్థాయిలో ఆరోపణలు గుప్పించారు. పథకం ప్రకారమే ప్రభాకర్ రావు లొంగిపోయి సిట్ విచారణకు హాజరయ్యాడన్నారు. అమెరికాలోనే ప్రభాకర్ రావుకు కేసీఆర్ కుటుంబంతో కౌన్సిలింగ్ తంతు పూర్తయ్యిం దని బండి వ్యాఖ్యానించారు. మాలాంటి అనేక మంది కార్యకర్తల ఉసురుపోసుకున్న వ్యక్తి ప్రభాకర రావు అని బండి సంజయ్ ఆగ్రహం వ్యక్తం మిగతావి 2లో



## సిఎం రేవంత్‌ను కలిసిన అడ్లూరి, రామచంద్రనాయక్



## కౌశిక్ రెడ్డిపై కేసు కొట్టివేతకు హైకోర్టు నిరాకరణ

## గౌడ్‌ల సంక్షేమం కోసం
# కాంగ్రెస్ ప్రభుత్వం కృషి

- నాటేందుకు సిద్ధంగా 40 లక్షల తాటి మొక్కలు
- అన్ని కులాలకు ప్రాధాన్యం ఇచ్చిన కాంగ్రెస్
- ఖమ్మంలో గౌడకుల కమ్యూనిటీ హాలుకు శంకుస్థాపనలో పొన్నం
- హాజరైన మంత్రులు భట్టి తదితరులు



**ఖమ్మం,జూన్ 9(పిసిడబ్ల్యు న్యూస్):** గౌడ్‌ల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశిస్తే.. 40 లక్షల తాటి మొక్కలు సిద్ధంగా ఉన్నాయన్నారు. గీత కార్మిక బిడ్డగా తాను మంత్రిగా పని చేస్తున్నా అని, రాబోయే కాలంలో అందరూ ఉన్నత స్థానంలో కొనసాగేలా కష్ట పడండని సూచించారు. కుల వృత్తి పరంగా చేసేవారు చేయండని, కానీ పిల్లలకు చదువే ప్రధానంగా ఉండేలా చదివించాలన్నారు. తాజా మంత్రివర్గ విస్తరణలో కూడా కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని కులాలకు అవకాశం ఇచ్చిందని మంత్రి పొన్నం పేర్కొన్నారు. ఖమ్మం జిల్లా రఘునాథపాలెం మండలంలో గౌడ కమ్యూనిటీ హాల్ నిర్మాణంకు డిప్యూటీ- సీఎం భట్టి విక్రమార్క, పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్, మంత్రులు పొన్నం ప్రభాకర్, పొంగులేటి శ్రీనివాస రెడ్డిలు శంకుస్థాపన చేశారు.మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ... 'గౌడ్‌లకు సంబంధించి కమ్యూనిటీ హాల్ కట్టుకోవాలని నన్ను, మహేష్ కుమార్ గౌడ్‌ను బాలసాని మిగతావి 2లో

## కొత్తగా వెయ్యి అంగన్‌వాడీల
# నిర్మాణం

- అంగన్‌వాడీల్లో చిన్నారుల ప్రవేశం
- జిల్లా కలెక్టర్లు చొరవ తీసుకోవాలి: మంత్రి సీతక్క ఆదేశాలు



**హైదరాబాద్, 9(పిసిడబ్ల్యు న్యూస్):** అంగన్వాడీలు 11న తెరుచుకోనున్నాయని, అంగన్వాడీల్లో చిన్నారులు చేరేలా చర్యలు చేపట్టండని కలెక్టర్లకు మంత్రి సీతక్క ఆదేశాలు జారీ చేశారు. శిథిలావస్థలో ఉన్న అంగన్వాడీ కేంద్రాలను సమీపంలోని ఖాళీ ప్రభుత్వ భవనాల్లోకి మార్చండని సూచించారు. కొత్తగా వెయ్యి అంగన్వాడీ భవనాలు నిర్మించబోతున్నామని, వాటికి కావాల్సిన స్థలాలను సేకరించండని చెప్పారు. ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు యుని ఫామ్‌లను మహిళా సంఘాలచే కుట్టిస్తున్నామని, పాఠశాల తెరిచే రోజు విద్యార్థులందరికి యునిఫామ్‌లు పంపిణీ చేస్తామని మంత్రి సీతక్క తెలిపారు. సచివాలయంలో మంత్రి సీతక్క, సీఎస్ రామకృష్ణారావు ఆధ్వర్యంలో ఇందిరా మహిళా శక్తి కార్యకలాపాలపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. మహిళా సంఘాలచే సోలార్ ప్లాంట్స్‌పెట్రోల్ బంక్స్ ఏర్పాటు-, నూతన మహిళ సభ్యుల గుర్తింపు, కిశోర బాలికలు-దివ్యాంగులు-వయోధిక మహిళా సంఘాల ఏర్పాటు-, ఇందిరమ్మ మహిళా శక్తి భవనాల నిర్మాణ పనుల పురోగతి, మహిళా సంఘాలచే ప్రభుత్వ పాఠశాలల స్కూల్ యునిఫామ్‌ల సరఫరా తదితర అంశాలపై మంత్రి సీతక్క సమీక్ష మిగతావి 2లో

# మోదీ11 ఏళ్ల పాలనను స్వర్ణయుగం

(మొదటి పేజీ తరువాయి)

పోస్ట్ చేశారు. ఈ పదకొండేళ్లలో ఆర్థిక పునరుద్ధరణ, సామాజిక న్యాయం, సాంస్కృతిక గౌరవం, జాతీయ భద్రతతో కొత్త శకాన్ని దేశం చూస్తోందని అమిత్‌షా అన్నారు. బలమైన నాయకత్వం, దృఢ సంకల్పం, ప్రజాసేవ చేయాలనే తపన ఉంటే సుపరిపాలన సాధ్యమేనని మోదీ ప్రభుత్వం నిరూపించిందని వివరించారు. 2014లో పరిస్థితిని ప్రస్తావిస్తూ, ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పగ్గాలు చేపట్టినప్పుడు దేశంలో విధానపరమైన అచేతన స్థితి, నాయకత్వ కొరత, తారాస్థాయిలో అవినీతి ఉండేదని చెప్పారు. ఆర్థిక పరిస్థితి అగమ్యగోచరంగా ఉండేదని, దిశానిర్దేశర లేని పాలన కొనసాగేదని అన్నారు. రైతులు, మహిళలు, వెనుకబడిన తరగతులు, దళితులు, అణగారిన వర్గాల అభ్యున్నతికి మోదీ విధానపరమైన నిర్ణయాలు తీసుకున్నారని తెలిపారు. ఉగ్రవాదంపై ఉక్కుపిడికిలి బిగించిందని, అవసరమైతే శత్రు భూభాగంలోకి చొచ్చుకెళ్లయినా ఉగ్రవాదులను మట్టుబెడుతుందని చెప్పారు. మోదీ 3.0 హయాంలో అభివృద్ధి, స్వయం సమృద్ధి దిశగా దేశం శీఘ్రగతిని పురోగమిస్తోందని, ప్రజల జీవితాల్లో సానుకూల మార్పులు తెచ్చేందుకు ప్రతి రంగంలోనూ మేక్ ఇండియాను నంబర్ వన్ చేసే దిశగా ప్రయాణం కొనసాగుతోందని చెప్పారు.

# బస్ పాస్‌దారుకుల ఆర్టీసీ షాక్

(మొదటి పేజీ తరువాయి)

మెట్రో ఎక్స్‌ప్రెస్ బస్ పాస్ ధర ప్రస్తుతం రూ.1,300 ఉండగా.. ఆ ధరను రూ.1,600కు పెంచింది. ఇక మెట్రో డీలక్స్ పాస్ రూ.1,450 ఉండగా.. ఆ ధరను రూ.1,800కు పెంచింది. అలాగే గ్రేటర్ హైదరాబాద్, గ్రీన్ మెట్రో ఏసీ బస్ పాస్ ధరలనూ పెంచుతూ నిర్ణయం తీసుకుంది. కొత్త బస్ పాస్ ధరలు ఈరోజు నుంచే అమల్లోకి వస్తాయని టీజీఎస్ ఆర్టీసీ స్పష్టం చేసింది. ఈ ఛార్జీల పెంపుతో నగరవాసులపై అదనపు భారం పడనుంది. మరోవైపు రేవంత్ రెడ్డి ప్రభుత్వం మహిళల కోసం మహాలక్ష్మి పేరుతో ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యాన్ని కల్పించింది. ఈ పథకం అమలుతో ఆర్టీసీ తీవ్ర నష్టాల బాటలో నడుస్తోందని ప్రతిపక్షాలు ఆరోపిస్తున్నాయి. జీతాలు కూడా ఇవ్వలేని పరిస్థితి నెలకొందని మండిపడుతున్నారు. మరోవైపు తమ జీతభత్యాలు పెంచాలంటూ ఆర్టీసీ కార్మికులు గత నెలలో సమ్మెకు పిలుపునిచ్చిన విషయం విదితమే. అయితే ఆర్టీసీ కార్మిక నేతలతో ప్రభుత్వం చర్చలు జరిపింది. దీంతో ఈ సమ్మెను ఆర్టీసీ కార్మికులు తాత్కాలికంగా వాయిదా వేశారు.ఇక అదే సమయంలో ఆర్టీసీ కార్మికుల సమ్మె పిలుపుపై సీఎం రేవంత్ రెడ్డి ఓ కార్యక్రమం వేదికగా స్పందించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం రూ.లక్షల కోట్ల అప్పులు చేసిందని విమర్శించారు. ఆ అప్పులకు వడ్డీలు చెల్లించడంతోనే తమ ప్రభుత్వానికి వస్తున్న ఆదాయంలో కొంత భాగం వెళ్లిపోతుంద న్నారు. అలాంటి వేళ ఆర్టీసీ కార్మికులు సమ్మెకు దిగితే.. పరిస్థితి మరింత కష్టంగా మారుతోందని సీఎం స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలో సమ్మెపై పునరాలోచన చేసుకోవాలంటూ ఆర్టీసీ కార్మిక నేతలకు సూచించారు. అలాంటి వేళ.. ప్రభుత్వంతో జరిగిన సమావేశంలో ఏకాభిప్రాయానికి వచ్చిన ఆర్టీసీ కార్మిక నేతలు ఈ సమ్మెను వాయిదా వేసిన సంగతి తెలిసిందే.

# కౌశిక్ రెడ్డిపై కేసు కొట్టివేతకు హైకోర్టు నిరాకరణ



**హైదరాబాద్,జూన్ 9(పిసిడబ్ల్యూ న్యూస్):** భారాస ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డిపై నమోదైన కేసును కొట్టేసేందుకు హైకోర్టు నిరాకరించింది. కమలాపురం పోలీసు స్టేషన్‌లో నమోదైన కేసును కొట్టేయా లంటూ కౌశిక్‌రెడ్డి పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై విచారణ చేపట్టిన న్యాయస్థానం.. 188 సెక్షన్‌ను కొట్టేసింది. పోలీసులు నమోదు చేసిన మిగతా సెక్షన్ల లో విచారణ ఎదుర్కోవాల్సిందేనని ఆదేశించింది. 2023లో అసెంబ్లీ ఎన్నికల ప్రచార సమయంలో తనను గెలిపించకుంటే కుటుంబంతో సహా ఆత్మహత్య చేసుకుంటానని కౌశిక్‌రెడ్డి వ్యాఖ్యలు చేశారు. దీనిపై నోడల్ అధికారి పోలీసులకు ఫిర్యాదు చేశారు. కౌశిక్‌రెడ్డి వ్యాఖ్యలపై ప్రస్తుతం నాంపల్లి ప్రజాప్రతినిధుల కోర్టులో కేసు పెండింగ్‌లో ఉంది. ఇప్పటికే దీనిపై కమలాపురం పోలీసులు అభియోగపత్రం దాఖలు చేశారు.

# సిఎం రేవంత్‌ను కలిసిన అడ్లూరి, రామచంద్రనాయక్

**హైదరాబాద్,జూన్ 9(పిసిడబ్ల్యూ న్యూస్):** కొత్తగా రాష్ట్ర మంత్రిగా ప్రమాణస్వీకారం చేసిన నేపథ్యంలో జూబ్లీహిల్స్ నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని అడ్లూరి లక్ష్మణ్ మర్యాదపూర్వకంగా కలిసారు. తనకు మంత్రిర్గంలో చోటు కల్పించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. సిఎం కూడా అఆయనను అభినందించారు. అడ్లూరి ధర్మపురి నియోజకవర్గం నుంచి ప్రాతినిథ్యం వహిస్తున్నారు. అలాగే శాసనసభ డిప్యూటీ స్పీకర్ గా నియమితులైన నేపథ్యంలో జూబ్లీహిల్స్ నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఎమ్మెల్యే రామచంద్ర నాయక్ మర్యాదపూర్వకంగా కలిసారు. తనకు ఉన్నత పదవిలో అవాకాం ఇచ్చినందుకు కృతజ్ఞతలు తెలిపారు. .



# కొత్త మంత్రులకు శాఖల కేటాయింపు

(మొదటి పేజీ తరువాయి)

ప్రస్తుతం ఎవరికీ కేటాయించని శాఖలనే కొత్తవారికి ఇచ్చే చాన్స్ ఉందని ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. కాగా ఎవరికీ కేటాయించని శాఖలు చాలా ఉన్నాయి. అవన్నీ కూడా సీఎం వద్దే ఉన్నాయి. వాటిలో విద్య, పురపాలక, హోం, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ వెల్ఫేర్, కమర్షియల్ ట్యాక్స్, పశుసంవర్ధకశాఖ, న్యాయ, కార్మిక, మైన్స్ అండ్ జియాలజీ, క్రీడలు యువజన శాఖతో పాటు- మరికొన్ని శాఖలు సీఎం వద్దనే ఉన్నాయి. కాగా గడ్డం వివేక్‌కు కార్మిక, మైనింగ్, క్రీడల శాఖ, అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌కు ఎస్సీ, ఎస్టీ సంక్షేమం, వాకిటి శ్రీహరికి పశుసంవర్ధక, యువజన, న్యాయ లేదా మత్స్య శాఖ కేటాయించే అవకాశం ఉన్నట్లు- కాంగ్రెస్ సీనియర్ నేతల్లో చర్చ జరుగుతోంది. సీఎం రేవంత్ రెడ్డి తొలిదశ మంత్రివర్గ కూర్పు సమయంలో శాఖల కేటాయింపుపై హైకమాండ్ అభిప్రాయాన్ని పరిగణనలోకి తీసుకున్నట్లు పార్టీ వర్గాలు వెల్లడించాయి. తెలంగాణ మంత్రివర్గ విస్తరణ పూర్తయిన నేపథ్యంలో శాఖల కేటాయింపుపై చర్చ ఊపందుకుంది. దీనిపై అధిష్ఠానంతో చర్చించేందుకు సీఎం రేవంత్‌రెడ్డి ఢిల్లీ చేరుకోనున్నారు. మంత్రుల శాఖల పునర్ వ్యవస్థీకరణపై అధిష్ఠానంతో చర్చించనున్నారు. మంత్రుల శాఖల్లో పెద్ద మొత్తంలో మార్పులు, చేర్పులు జరగనున్నట్లు పార్టీలో చర్చ జరుగుతోంది. ఆర్థిక, పౌర సరఫరాలశాఖ మంత్రుల మార్పుపై ఏఐసీసీ అధిష్ఠానంతో సీఎం చర్చించనున్నట్లు- తెలుస్తోంది. మున్సిపల్, విద్యాశాఖ, ఇతర శాఖల కేటాయింపుల పైనా చర్చించే అవకాశముంది. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకు కీలకమైన హోంశాఖ ఇచ్చే అవకాశం ఉన్నట్లు పార్టీ వర్గాల్లో చర్చ జరుగుతోంది. శ్రీధర్‌బాబుకు ఐటీతోపాటు ఇతర శాఖలు కేటాయించే అవకాశముంది. ఇదిలావుంటే ఏడాదిన్నర తరవాత విస్తరణతో కొందరు అలకబూనారు. వారిని కాంగ్రెస్ ఇన్‌ఛార్జ్ మీనాక్షి నటరజాన్ బుజ్జగించారు. రాష్ట్రంలో పది ఉమ్మడి జిల్లాలకు మంత్రివర్గంలో స్థానం లేకుండా పోయిందని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి వాపోయారు. ఇప్పటివరకు స్థానం దక్కని ప్రతి జిల్లాకు మంత్రి పదవి ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇచ్చిన జిల్లాలకే రెండు, మూడు మంత్రి పదవులు ఇవ్వడం ఏమిటని ప్రశ్నించారు. రాష్ట్రానికే గుండెకాయలాంటి హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాలను విస్మరించొద్దని, రాష్ట్ర జనాభాలో ఈ రెండు జిల్లాల్లోనే 47శాతం ఉన్నారని గుర్తుచేశారు. మంత్రిపదవి విషయంలో అధిష్ఠానం తన మొర వినలేదని ఆవేదన వ్యక్తంచేశారు. మంత్రివర్గ విస్తరణ అనంతరం పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్‌గౌడ్, మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదివారం మల్‌రెడ్డి నివాసానికి వచ్చి మంత్రి పదవి విషయంలో బుజ్జగించారు. మల్‌రెడ్డి మీడియాతో మాట్లాడుతూ కార్యకర్తల డిమాండ్ మేరకే తాను మంత్రి పదవి అడుగుతున్నట్టు చెప్పా రు. కార్యకర్తలు లేకుండా తాము పనిచేయలేమని, పార్టీ కష్టాల్లో ఉన్నప్పుడు కాపాడింది తామేనని చెప్పారు. పార్టీ లైన్‌లోనే ఉండి పనిచేస్తానని తెలిపారు. అధిష్ఠానం పొరపాటు చేయవద్దని కోరినట్టు చెప్పారు. పార్టీలో కొత్తగా వచ్చినవారికి పదవులిస్తే ఎన్నో ఏళ్లుగా పార్టీని నమ్ముకుని పనిచేస్తున్న కార్యకర్తలు బాధపడుతున్నారని తెలిపారు. అధిష్ఠానానికి తన గోడును చెప్పేందుకు అవకాశమివ్వాలని టీపీసీసీ అధ్యక్షుడిని కోరినట్టు తెలిపారు. మంత్రి పదవి విషయంలో రాహుల్‌గాంధీ ఏ నిర్ణయం తీసుకున్నా సమ్మతిస్తామని, పార్టీకి నష్టం జరుగుతున్నదని అధిష్ఠానం దృష్టికి తీసుకొచ్చినా దిద్దుబాటు చర్యలు తీసుకోవటం లేదని వాపోయారు.

# నిబంధనల మేరకే కాళేశ్వరం నిర్మాణం

(మొదటి పేజీ తరువాయి)

చెప్పారని హరీష్ రావు తెలిపారు. మాజీ మంత్రి హరీష్‌రావు కాళేశ్వరం కమిషన్ విచారణ ముగిసింది. కమిషన్ నోటీసులు ఇచ్చిన నేపథ్యంలో సోమవారం హరీష్‌రావు విచారణకు హాజరయ్యారు. ఈ సందర్భంగా పలు అంశాలపై కమిషన్.. హరీష్ రావును ప్రశ్నించింది. సుమారు 45 నిమిషాల పాటు హరీష్‌రావు విచారణ కొనసాగింది. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. కమిషన్‌కు అన్ని ఆధారాలు సమర్పించానని తెలిపారు. మిషన్ చైర్మన్ పీసీ ఘోష్ అడిగిన అన్ని ప్రశ్నలకు హరీశ్‌రావు సమాధానం ఇచ్చారు. మొత్తం 20 ప్రశ్నలు అడగ్గా.. ప్రతి ప్రశ్నకు హరీశ్‌రావు ఆధారాలు సమర్పిస్తూ సమాధానం ఇచ్చారు. ప్రధానంగా కాళేశ్వరం కార్పొరేషన్, డిజైన్ల మార్పుపై కమిషన్ హరీశ్‌రావును ప్రశ్నించింది. బ్యారేజీలలో నీళ్లను నింపడం, డిజైన్లు తయారీపై కమిషన్ ప్రశ్నించింది. మహారాష్ట్ర ఒప్పుకోలేదు కాబట్టే మేడిగడ్డ నిర్మాణం జరిగిందని హరీశ్‌రావు తెలిపారు. కమిషన్ ముందు కాళేశ్వరం ప్రాజెక్టు డిజైన్‌ను హరీశ్‌రావు చూపించారు. కమిషన్ ముందు జీవోలు, డాక్యుమెంట్ ఆధారంగా సమాధానాలు చెప్పిన హరీష్ రావు. ఇరిగేషన్ మంత్రిగా ఎన్ని రోజులు పనిచేశానని హరీశ్‌రావును కమిషన్ ప్రశ్నించింది. జీవో 115 మంత్రుల సబ్ కమిటీ ఎందుకు ఏర్పాటు చేశారు? మంత్రుల సబ్ కమిటీ- ఏ అంశాలపై స్టడీ చేసింది? అని అడగ్గా రైతులకు ఎక్కువ సంఖ్యలో నీళ్లు అందించడానికి అప్పటి ప్రభుత్వం సబ్ కమిటీ ఏర్పాటు చేసిందని హరీష్ రావు తెలిపారు..సబ్ కమిటీలో తుమ్మల నాగేశ్వరరావు ఈటల రాజేందర్ హరీష్ రావు ఉన్నారు.సీడబ్ల్యూసీ, రిటైర్డ్ ఇంజనీర్ల సూచనల మేరకు మేడిగడ్డ నిర్మాణం జరిగింది. మహారాష్ట్ర ఒప్పుకోలేదు కాబట్టి... తుమ్మిడిహట్టి వద్ద నుంచి మేడిగడ్డకు మార్చాం. 16 లక్షల కంటే ఎక్కువ ఆయకట్టుకు నీళ్లు ఇవ్వాలంటే... రిజర్వాయర్ల సంఖ్య పెంచాలని,సీడబ్ల్యూసీ సూచనల మేరకే బ్యారేజీలు, రిజర్వాయర్ల సంఖ్య పెంచాం. మేడిగడ్డ నిర్మాణం ఒక్కరి నిర్ణయం కాదు.. మేడిగడ్డ నిర్మాణానికి ముందు మంత్రులు అధికారులు అనేక సార్లు భేటీ- అయ్యారు. వ్యాప్కాన్స్ సంస్త నివేదికల ఆధారంగా మేడిగడ్డ అన్నారం సుందిళ్ల బ్యారేజీలు నిర్మించాం. మేడిగడ్డ నిర్మించాలని రిటైర్డ్ ఇంజనీర్లు సైతం రిపోర్టులు ఇచ్చారని వివరించారు. కాళేశ్వరం ప్రాజెక్టు రీ డిజైన్, కార్పొరేషణ్ ఏర్పాటు- కేబినెట్ అనుమతులపై హరీష్‌రావును కమిషన్ ప్రశ్నించింది.కాళేశ్వరం కమిషన్ అడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్పానని, నోటి మాటలే కాదు.. ఆధారాలు కూడా సమర్పించానని చెప్పారు. కమిషన్ ఎదుట హాజరై రాజకీయాలు మాట్లాడటం సరికాదని ఆయన అన్నారు. ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్ట్‌ను 7 ప్యాకేజీలుగా విభజించి.. గతంలో పనులు చేశారని, తమ్మిడిహట్టి నుంచి మేడిగడ్డకు ఎందుకు మార్చారని ప్రశ్నించారని, మహారాష్ట్రతో జరిపిన చర్చల మినిట్స్‌ను కూడా కమిషన్‌కు అందించానని హరీష్‌రావు తెలిపారు. తమ్మిడిహట్టి దగ్గర ప్రాజెక్ట్ నిర్మాణానికి.. అప్పటి మహారాష్ట్ర ప్రభుత్వం ఒప్పుకోలేదని. తెలంగాణ, మహారాష్ట్ర మధ్య 5, 6 సమావేశాలు జరిగాయని, ఎంత నష్టపరిహారమైనా ఇస్తామని స్పష్టంగా చెప్పినట్లు- చెప్పానన్నారు. కేసీఆర్ స్వయంగా ముంబై వెళ్లి అడిగినా ఆ ప్రభుత్వం ఒప్పుకోలేదని చెప్పినట్లు హరీష్‌రావు తెలిపారు. ప్రాజెక్టుకు రుణ సేకరణ కోసమే కాళేశ్వరం కార్పొరేషన్ ఏర్పాటు చేశామని, మంత్రి వర్గ ఆమోదం, ప్రభుత్వ గ్యారెంటీతోనే కార్పొరేషన్ ఏర్పాటు జరిగిందని కమిషన్‌కు వివరించారు. కేంద సంస్థలు, బ్యాంకుల నుంచే రుణాలు తీసుకున్నట్లు తెలిపారు. కార్పొరేషన్ నుంచి కాకుండా బడ్జెట్ నుంచి నిధులు ఎందుకు కేటాయించారని పీసీ ఘోష్ ప్రశ్నించారు. జలాశయాల నుంచి ఎత్తిపోసిన నీటి వివరాలను అడిగారు. ఆనకట్టల్లో నీరు నిల్వ చేయాలని ఎవరు ఆదేశించారని ప్రశ్నించగా.. ప్రాజెక్టుల్లో నీటి నిల్వ ఇంజినీర్లు చూసుకునే అంశమని చెప్పారు. ప్రభుత్వం నుంచి ఎలాంటి ఆదేశాలు ఇవ్వలేదని హరీశ్‌రావు వివరించారు. కమిషన్ అడిగిన అన్ని ప్రశ్నలకు సమాధానమిచ్చాను. అన్ని ఆధారాలు సమర్పించా. తమ్మిడిహట్టి నుంచి మేడిగడ్డకు ఎందుకు మార్చారని చాలా సేపు ప్రశ్నించారు. తమ్మిడిహట్టి వద్దే కట్టడానికి అన్ని ప్రయత్నాలు చేశామని చెప్పాను. దీనిపై అనాడే అప్పటి మహారాష్ట్ర కాంగ్రెస్ మంత్రిని కోరాం. మీకు మీరుగా నిర్ణయించుకొని పనులు ప్రారంభిస్తే ఖర్చు వృథాగా మారే అవకాశం ఉందని చెప్పారు. తెలంగాణ, మహారాష్ట్ర మధ్య ఐదారు సమావేశాలు జరిగాయి. కేసీఆరే స్వయంగా మహారాష్ట్ర వెళ్లి.. సీఎం ఫడణవీస్‌కు చెప్పే ప్రయత్నం చేశారు. మహారాష్ట్రలో కాంగ్రెస్ పోయి.. భాజపా ప్రభుత్వం వస్తే.. మళ్లీ సంప్రదించాం. తమ్మిడిహట్టి వద్ద అనుమతించాలని.. ఎంత నష్టపరిహారమైనా ఇస్తామని స్పష్టంగా చెప్పాం. ఏడేళ్లు కాంగ్రెస్ ప్రభుత్వం ఒప్పుకోనప్పుడు మేమెలా ఒప్పుకుంటామని మహారాష్ట్ర సీఎం చెప్పారు. ఏడేళ్లు మహారాష్ట్ర, ఢిల్లీ, తెలంగాణలో కాంగ్రెస్ ఉన్నా తమ్మిడి హట్టి వద్ద బ్యారేజ్ ఒప్పించడంతో తీవ్రంగా విఫలమ య్యారు. ఈ సమయంలోనే తమ్మిడిహట్టి వద్ద నీళ్లు లేవని సెంట్రల్ వాటర్ కమిషన్ రెండు లేఖలు రాసింది. నీటి లభ్యత తక్కువ ఉందని.. ప్రత్యామ్నాయం చూసుకోవాలని లేఖలో పేర్కొంది. అందుకే ప్రాజెక్టు రీ డిజైన్ చేయాల్సి వచ్చింది. సీడబ్ల్యూసీ నుంచి వచ్చిన మూడు లేఖలు కమిషన్‌కు ఇచ్చాం అని హరీశ్‌రావు అన్నారు.

# ప్రభాకర్ రావు స్టేట్‌మెంట్ బయటపెట్టాలి

(మొదటి పేజీ తరువాయి)

చేశారు. సిట్ విచారణలో మాజీ చీఫ్ ప్రభాకర్ రావు ఇచ్చిన స్టేట్‌మెంట్‌ను బహిరంగ పర్చాలని బండి సంజయ్ తెలంగాణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో నిందితుడిగా ఉన్న ఎస్ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్‌రావు పథకం మేరకే లొంగి పోయారని కేంద్ర మంత్రి బండి సంజయ్ వ్యాఖ్యానించారు. సిట్ విచారణలో ఆయన ఇచ్చిన వాంగ్మూలాన్ని బహిర్గతం చేయాలని డిమాండ్ చేశారు. ప్రభాకర్‌రావుకు కేసీఆర్ కుటుంబంతో అమెరికాలో కౌన్సిలింగ్ పూర్తయిందని అందుకే ఆయన లొంగిపోయారని చెప్పారు. కాంగ్రెస్, భాజపా, భారాస నేతల ఫోన్లు ట్యాప్ చేశారని విమర్శించారు. జడ్జిల ఫోన్లు కూడా ట్యాప్ చేసిన ఘనుడు ప్రభాకర్‌రావు అన్నారు. ఎవరి ఆదేశాలతో ఫోన్ ట్యాపింగ్ చేశారో ప్రజలకు తెలియాలి. ఫోన్ ట్యాప్ చేసి ఏం చేశారు? ఆడియోలు ఎవరికి పంపారు? ట్యాపింగ్ ఆడియోలను అడ్డుపెట్టుకొని ఎవరిని బెదిరించారు అన్న విషయాలు బయటకు రావాలని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజలకు విశ్వాసం సన్నగిల్లుతోంది. కాంగ్రెస్ వచ్చాక ఒక్క అవినీతి కేసు విచారణ ముందుకు సాగలేదు. ప్రభాకర్‌రావు, సూత్రధారులను దోషులుగా తేల్చాల్సిందేనని బండి డిమాండ్ చేశారు.ఇప్పుడు సుప్రీం ఆదేశాలతో హైదరాబాద్ వచ్చి సిట్ విచారణకు హాజరయ్యారు. ప్రభాకర్‌రావు ఆదేశాల మేరకే తాను సమాచారాన్ని ధ్వంసం చేశానని ప్రణీత్‌రావు వెల్లడించిన సంగతి తెలిసిందే. కాగా, 2018 నుంచే తెలంగాణలో అక్రమ ట్యాపింగ్ దందా మొదలైనట్లు పోలీసులు గుర్తించారు. కాగా, మాజీ ఐపీఎస్, మాజీ ఇంటెలిజెన్స్ చీఫ్ ప్రభాకర్‌రావు బంధువే ప్రణీత్ రావు. ప్రణీత్ కెరీర్‌లో అడుగడుగునా ప్రభాకర్ రావు అండగా ఉన్నట్లు- తెలుస్తోంది. ప్రభాకర్ రావు నల్గొండ ఎస్పీగా ఉన్నప్పుడే ప్రణీత్ ప్రొబేషన్ క్లియరెన్స్ అయ్యింది. అలాగే.. ప్రభాకర్ రావు ఎస్ఐబీ చీఫ్ కాగానే.. ప్రణీత్‌కు ఎస్ఐబీలో పోస్టింగ్ లభించింది. ఎస్ఐబీలో ఉన్న ఇతర ఇన్‌స్పెక్టర్లను కాదని ప్రణీత్‌ను వెనకేసుకొచ్చాని ప్రభాకర్‌పై ఆరోపణలు కూడా ఉన్నాయి. నిబంధనలకు విరుద్ధంగా ప్రణీత్‌కు డీఎస్పీగా ప్రమోషన్ ఇప్పించారని కూడా విమర్శలు వచ్చాయి.

# కొత్తగా వెయ్యి అంగన్‌వాడీల నిర్మాణం

(మొదటి పేజీ తరువాయి)

నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ... 'కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేసే లక్షంతో కలెక్టర్లు పనిచేయాలి. తెలంగాణ రైజింగ్ 2047 సాకారం కావాలంటే మహిళా సంఘాలను బలోపేతం చేయాలి. మహిళా సంఘాలచే సోలార్, పెట్రోల్ బంకులు ఏర్పాటు- చేయించేలా కలెక్టర్లు కృషి చేయాలి. అక్టోబర్ 2న సోలర్ ఎ÷-లాంట్లు- ప్రారంభించే లక్షయంతో కలెక్టర్లు ప్రత్యేక దృష్టి సారించాలి. ఇప్పటికే జిల్లాల వారిగా సోలార్ ఇనస్టాలేషన్ కంపెనీలతో ఒప్పందాలు జరిగాయి. వారితో సమన్వయం చేసుకుని సోలార్ ఎ÷-లాంట్ల పనులు ప్రారంభించాలని అన్నారు. '22 జిల్లాల్లో ఇందిరా మహిళా శక్తి భవనాల నిర్మాణ పనులను నవంబర్ లోపు పూర్తి చేయాలి. ప్రభుత్వ పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాలకు పేద పిల్లలు వస్తారు. అంగన్వాడీలు, ప్రభుత్వ బడులు బాగుంటేనే తెలంగాణ బాగుంటు-ంది. పాఠశాల తెరిచే రోజు విద్యార్దులందరికి యునిఫామ్‌లను పంపిణి చేస్తాం. గతంలో స్కూల్లు స్టార్ట్ అయిన ఆరు నెలల తర్వాత యునిఫామ్‌లు అందేవి. అంగన్వాడీలు ఈనెల 11న తెరుచుకోనున్నాయి. అంగన్వాడీల్లో చిన్నారులు చేరేలా చర్యలు చేపట్టండి. ప్రైవేటు-, ప్లే స్కూల్లకు దీటు-గా అంగన్వాడీలను తీర్చిదిద్దండి. శిధిలావస్తలో ఉన్న అంగన్వాడీ కేంద్రాలను సమీపంలోని ఖాళీ ప్రభుత్వ భవనాల్లోకి మార్చండి. కొత్తగా వేయి అంగన్వాడీ భవనాలు నిర్మించబోతున్నాం, వాటికి కావాల్సిన స్థలాలను సేకరించండి' అని మంత్రి కలెక్టర్లకు సూచించారు. అత్యంత పేదరికంలో ఉన్నవాళ్లు, మారుమూల ప్రాంత మహిళలు, ఎస్టీ మహిళలు ఇంకా స్వయం సహాయక సంఘాల (ఎస్‌హెచ్‌జీ)ల్లో తక్కువగా ఉన్నారు. ప్రైవేటు- వడ్డీ వ్యాపారుల చేతిలో పేదల మహిళలు ఇబ్బందులు పడుతున్నారు. అందుకే అర్హులైన ప్రతి మహిళా ఎస్‌హెచ్‌జీలో ఉండేలా కలెక్టర్లు చర్యలు తీసుకోవాలి.

# గౌడ్‌ల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కృషి

(మొదటి పేజీ తరువాయి)

లక్ష్మి నారాయణ కలిశారు. ప్రభుత్వం గౌడ్‌ల సంక్షేమం కోసం పని చేస్తుంది. కమ్యూనిటీ- హాల్ నిర్మాణం కోసం మంత్రుల వద్ద మాట తీసుకున్నా. కమ్యూనిటీ- హాల్ నిర్మాణం కోసం కాంట్రిబ్యూషన్ ఎక్కువ తీసుకుంటే ప్రేమ ఎక్కువగా ఉంటు-ంది. 6 కోట్లతో తెలంగాణలో రెండవ స్థానంలో నేను నిర్మించిన గౌడ భవన్ ఉంటుంది. వేములవాడలో 45 రూమ్‌లతో సత్రం కడుతున్నాం. కుల వృత్తి పరంగా చేసేవాళ్లు చేయండి కానీ.. పిల్లలకు చదువే ప్రధానంగా ఉండేలా చదివించాలి' అని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశిస్తే 40 లక్షల తాటి మొక్కలు సిద్ధంగా ఉన్నాయి. రాహుల్ గాంధీ ఆదేశాల మేరకు తెలంగాణ ప్రభుత్వం కులగణన చేసింది. కులగణన జరిగే సమయంలో ఎందుకు అని అందరూ ప్రశ్నించారు. నిన్న జరిగిన మంత్రివర్గ విస్తరణలో కూడా ప్రభుత్వం అన్ని కులాలకు అవకాశం ఇచ్చింది. గీత కార్మిక బిడ్డగా నేను మంత్రిగా పని చేస్తున్నా. రాబోయే కాలంలో అందరూ ఉన్నత స్థానంలో కొనసాగేలా కష్టపడండి. ముగ్గురు మంత్రుల కోసం, ఎంపీ కోసం పని చేయండి' అని మంత్రి పొన్నం ప్రభాకర్ చెప్పుకొచ్చారు. భగవంతుడు ఏదో కులంలో మన పుట్టు-కకు అవకాశం ఇచ్చాడని, తాను గౌడ కులంలో జన్మించానని, అందుకు ఎంతో గర్విస్తున్నాను అని పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ తెలిపారు. మనం పుట్టిన కులాన్ని గౌరవించాలి కానీ.. ఇతర కులాలను తక్కువ చేయకూడదన్నారు. కుల వ్యవస్థ, కుల వృత్తులు లేనిదే దేశం లేదు అని.. కుల వృత్తులు అంతరించిపోకుండా ప్రభుత్వాలు పని చేయాలన్నారు. గౌడ వృత్తిని గొప్ప వృత్తిగా చెప్పుకోవాలని, ప్రతిరోజు గౌడ్‌లు తాటి చెట్టు- ఎక్కి దిగడం అంత ఆషామాషీ కాదు అని పేర్కొన్నారు. వెనుకబడ్డ తరగతుల వారికి సమన్యాయం చేయాలనేది కాంగ్రెస్ పార్టీ ఆకాంక్ష అని మహేష్ కుమార్ గౌడ్ చెప్పారు. మనం పుట్టిన కులాన్ని గౌరవించాలి కానీ.. ఇతర కులాలను తక్కువ చేయకూడదు. హైదరాబాద్‌లో కొన్ని ఫంక్షన్ హాల్స్, అందులో అయ్యే ఖర్చులు చూస్తే.. పేదవాడి జీవితం మొత్తం నడుస్తుందని అనిపిస్తుంది. హిమాయత్ నగర్ గౌడ సంఘం కమ్యూనిటీ- హాల్ నిర్మించారు. నిజాంబాద్‌లో రెండున్నర ఎకరాల్లో కడుతున్నారు. కాంగ్రెస్ పార్టీ అందరికీ సముచిత స్థానం ఇస్తుంది. కుల వ్యవస్థ లేనిదే దేశం లేదు, కుల వృత్తులు లేనిదే కూడా దేశం లేదు. అందుకే కుల వృత్తులు అంతరించిపోకుండా ప్రభుత్వాలు పని చేయాలి. గౌడ వృత్తి గొప్ప వృత్తిగా చెప్పుకోవాలి. ప్రతిరోజు గౌడ్‌లు తాటి చెట్టు- ఎక్కి దిగడం అంత ఆషామాషీ కాదు. ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీకి కంచుకోట. గత ప్రభుత్వం 10 ఏళ్లు అధికారంలో ఉండి ఒక్క ఇల్లు కూడా ఇవ్వలేదు. వెనుకబడ్డ తరగతుల వారికి సమన్యాయం చేయాలనేది కాంగ్రెస్ పార్టీ ఆకాంక్ష. వచ్చే సంవత్సరం నాటికి కమ్యూనిటీ- హాల్ పూర్తి చేసుకునే బాధ్యత డిప్యూటీ- సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డిలదే. కులాలను, మతాలను ఇష్టపడితే తప్పులేదు.. ఇతర కులాలను, మతాలను కించపరచడం తప్పు' అని మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. కాంగ్రెస్ పార్టీ మనకి దేవాలయం వంటిది. కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖమ్మం జిల్లా ఎంతో తోడ్పాటు- అందించింది. నైపుణ్యం, చైతన్యం ఖమ్మం జిల్లాలో ఉంది. అధికారంలోకి వచ్చి 18 మాసాలు గడించింది. లక్ష 78 వేల కోట్ల విదేశీ నిధుల తెచ్చాం. పదేళ్ల పాటు- రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టారు. అప్పుల ఊబిలోకి నెట్టి బీఆర్ఎస్ పలాయనం బాట పట్టింది. ఈ నెలలో కార్పొరేషన్, డైరెక్టర్లను భర్తీ చేస్తాం. గుజరాత్ తరహాలో పార్టీ పదవుల ఎంపిక వుంటు-ంది. కార్యకర్తలను నమ్ముకున్న పార్టీ కాంగ్రెస్. క్రింది స్థాయి కార్యకర్తలకు న్యాయం జరుగుతుంది. మీ శ్రమ వల్లనే అధికారంలోకి వచ్చాం' అని పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ అన్నారు.

# బయ్యారం ట్రాఫిక్ సమస్య తిరేదెన్నాడో....!

**బయ్యారం,జూన్ 9(పిసిడబ్ల్యూ న్యూస్):** బయ్యారం మండలకేంద్రంలో ఇటీవల కాలంలో ట్రాఫిక్ సమస్య పద్మవ్యూహాన్ని తలపిస్తుందని ట్రాఫిక్ సమస్య వాహనదారులకు తీవ్ర ఇబ్బందికరంగా మారిందని వాహనదారులు ఆరోపిస్తున్నారు. ప్రధాన రహదారికి అనుకొని డ్రైనేజీలు ఉన్నా డ్రైనేజీలు దాటుకొని ప్రధాన రహదారికి ప్రక్కనే వ్యాపారులు సిమెంట్ రేకులు, డ్రమ్ములు, కరెంట్ పైపులు,వివిధ రకాల సమండ్లు డ్రైనేజీ ధాటి రోడ్డు పైనే ఏర్పాటు చేసుకొని వ్యాపారాలు కొనసాగిస్తున్నారు.రోడ్డుకు ఇరువైపులా ఉన్న షాపు యజమానులు షాప్ ముందు స్థలంలో ఫుట్ పాత్ పైన వ్యాపారం చేసే వారికి కిరాయిలకు ఇస్తూ రోడ్డు మరింత ఇరుకుగా మారుస్తున్నారు.ఇల్లందు-మహబూబాబాద్ ప్రధాన రహదారి నేషనల్ హైవేగా ప్రకటించినా వాహనదారులకు ట్రాఫిక్ ఇబ్బందులు తప్పడం లేదని ప్రయాణికులు వాపోతున్నారు.బస్టాండ్ సెంటర్లో వాహనాలు తీసుకొచ్చి పార్కింగ్ చెద్దామన్నా ఫుట్ పాత్ పై వ్యాపారులు చేసే వారు వాహనదారులను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నట్లు సమాచారం.




అధికారులు ట్రాఫిక్ సమస్యపై దృష్టి సారించడం లేదని పలువురు ఆరోపణలు చేస్తున్నారు.రామాలయం సెంటర్ నుండి జగ్గుతండా సంత రోడ్డు వరకు రోడ్డుకు ఇరువైపులా అడ్డంగా పెట్టే ద్విచక్ర వాహనాలు,తోపుడుబండ్లు,కూరగాయాల వ్యాపారాలు చేసుకునే వారు,ఫ్రూట్స్ షాప్, పాన్ షాప్ వారు రోడ్డుపైనే తమ వ్యాపారాలను కొనసాగిస్తూ ట్రాఫిక్ కు తీవ్ర అంతరాయం కలిగిస్తున్నారు.అధికారులు వెంటనే స్పందించి మెయిన్ రోడ్డుపై వ్యాపారాలు చేసే వారికి కొత్త పేట గంధంపల్లి సంతను వేరే చోటికి మార్చినట్లు బయ్యారం మండల కేంద్రంలో కూడా వ్యాపారులకు వేరే దగ్గర స్థలం చూపించి బయ్యారం మెయిన్ రోడ్డుపై ట్రాఫిక్ అంతరాయం లేకుండా చూడాలని ప్రజలు కోరుతున్నారు.మండల కేంద్రంలో ప్రధాన బ్యాంకుల దగ్గర పార్కింగ్ స్థలం లేక బ్యాంక్ ఖాతాదారులు తమ వాహనాలను రోడ్డు పైనే పార్కింగ్ చేస్తు ఉంచడంతో ట్రాఫిక్ నమస్య అధికమవుతుందని అంటున్నారు.మెయిన్ రోడ్డు వద్ద దుకాణాల ఎదుట తోపుడు బండ్లు పెట్టించి నెలకు వారి వద్ద కిరాయి వసూలు చేస్తూ ట్రాఫిక్ అంతరాయం కల్గిస్తున్నారనీ పలువురు ఆరోపిస్తున్నారు.ఏది ఏమైనా రోడ్డుపై వెళ్లే వాహనాలు అదుపుతప్పి మనుషులకు ఎలాంటి ప్రమాధాలు జరగకముందే సంబందిత అధికారులు స్పందించి ట్రాఫిక్ కు అంతరాయం కల్గిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.



## విహార యాత్రల పోస్టర్ విడుదల

**పరకాల, జూన్ 9 (పిసిడబ్ల్యూ న్యూస్):** టిజియస్(పరకాల ఆర్టీసీ డిపో ఆద్వర్యంలో విహార యాత్రల వివరాల పోస్టర్ ను పరకాల డిపో మేనేజర్ రవి చందర్ ఆవిష్కరించారు. ఇందులో 1: అరుణాచలం (డీలక్స్), 2: మల్లూరు, భద్రాచలం, పర్ణశాల (ఎక్స్ప్రెస్), 3: ధర్మపురి, బాసర (ఎక్స్ప్రెస్), 4: మల్లూరు, మేడారం, రామప్ప (ఎక్స్ప్రెస్)5: వేముల వాడ, కొండగట్టు, గూడెంగుట్ట (ఎక్స్ప్రెస్) పై యాత్ర స్థలాలకు బస్సులు నడిపిస్తున్నట్లు తెలిపారు. పై స్థలాలకే కాకుండా భక్తులు కోరుకున్న అనుకూలమైన విహర యాత్రలకు బస్సులు సమకూరుస్తామని, భక్తులు సద్వినియోగం చేసుకోవాలని డిపో మేనేజర్ తెలిపారు. చార్జీలు ఇతర వివరాలకు 9666919190 9705419088 సెల్ నంబర్లను సంప్రదించాలని కోరారు.అసిస్టెంట్ మేనేజర్ కృష్ణ కుమారి, అసిస్టెంట్ ఇంజనీర్ రాజశ్రీ పాల్గోన్నారు.

# హుజురాబాద్ సమీపంలో ఎనర్జీ ప్లాంట్ ఏర్పాటుకు వ్యతిరేకంగా ప్రజల ఆందోళన..

**హుజురాబాద్,జూన్ 9(పిసిడబ్ల్యూ న్యూస్):** హుజురాబాద్ మండలం సిర్సపల్లి గ్రామ సమీపంలోని గుట్టలలో చెత్త ఆధారిత విద్యుత్ ప్లాంట్ (ఎనర్జీ ప్లాంట్) ఏర్పాటు చేయాలనే ప్రభుత్వ ఆలోచనపై స్థానిక ప్రజలు, ప్రజా సంఘాలు, రైతు సంఘాలు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తున్నాయి. ఈ ప్లాంట్ వల్ల పర్యావరణానికి, ప్రజల ఆరోగ్యానికి తీవ్ర నష్టం వాటిల్లుతుందని ఆందోళన వ్యక్తం చేస్తూ రెవెన్యూ డివిజన్ అధికారికి వినతిపత్రం సమర్పించారు.ప్రైవేటు సహకారంతో ఏర్పాటు చేయనున్న ఈ ప్లాంట్ వల్ల హుజురాబాద్ పరిసర ప్రాంతాల్లోని దాదాపు 10 గ్రామాల ప్రజలు పలు రకాల వ్యాధులకు గురయ్యే ప్రమాదం ఉందని, తమ ప్రాణాలకు ముప్పు వాటిల్లుతుందని వినతిపత్రంలో పేర్కొన్నారు. ప్రతిరోజూ వెయ్యి టన్నుల చెత్తను రెండు మున్సిపల్ కార్పొరేషన్లు, ఏడు మున్సిపాలిటీల నుండి లారీల ద్వారా హుజురాబాద్‌కు తరలించడం వల్ల పర్యావరణం తీవ్రంగా దెబ్బతింటుందని ప్రజలు ఆందోళన చెందుతున్నారు.ఈ డంపింగ్ యార్డు, ప్లాంట్ ఏర్పాటు వల్ల శ్వాసకోశ వ్యాధులు, కిడ్నీ సమస్యలు, ఆస్తమా, క్యాన్సర్లు వంటి తీవ్రమైన ఆరోగ్య సమస్యలు






తలెత్తే అవకాశం ఉందని, భూసారం, భూగర్భ జలాలు దెబ్బతింటాయని, వ్యవసాయం తీవ్రంగా నష్టపోతుందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే ఈ ప్రాంతం నుంచి బూడిద లారీల ద్వారా రవాణా అవుతున్న నేపథ్యంలో, డంపింగ్ యార్డ్ కూడా తోడైతే ఈ ప్రాంత ప్రజలు మరింత నష్టపోతారని వారు వాపోయారు.హుజురాబాద్‌లో భారీ ప్లాంట్ ఏర్పాటుకు బదులుగా, ఆయా ప్రాంతాల్లోనే మినీ ప్లాంట్‌లను ఏర్పాటు చేస్తే ఆయా ప్రాంతాలకు విద్యుత్ సరఫరా అవుతుందని, రవాణా ఖర్చులు కూడా తగ్గుతాయని, ప్రజలు నష్టపోకుండా ఉంటారని విజ్ఞప్తి చేశారు.కాబట్టి, ప్రభుత్వం ఈ నిర్ణయాన్ని పునరాలోచించి, హుజురాబాద్ ప్రాంతంలో ఎనర్జీ ప్లాంట్ ఏర్పాటు చేసే ప్రయత్నాన్ని విరమించుకోవాలని హుజురాబాద్ మండల ప్రజలు, ప్రజా సంఘాలు, రైతు సంఘాలు, సిరిసపల్లి గ్రామ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. ఈ విషయంలో ప్రభుత్వం ప్రజల ఆరోగ్యానికి, పర్యావరణానికి ప్రాధాన్యత ఇవ్వాలని వారు కోరారు. సింగిల్ విండో అధ్యక్షులు ఎడవెల్లి కొండాల్ రెడ్డి, మాజీ సర్పంచ్ లు బింగి కరుణాకర్, విజయ్ కుమార్, ఎల్లయ్య ఆయా పార్టీల నాయకులు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా గంగమ్మ బోనాల జాతర



**బయ్యారం,జూన్ 9(పిసిడబ్ల్యూ న్యూస్):** మండలంలోని వెంకట్రాంపురం పంచాయతీ పరిధిలో గొల్లలు తమ కులదైవమైన గంగమ్మ తల్లి ఆలయంలో వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి పెద్ద గొల్ల జక్కుల దేవేశ్వరరావు,సారక గొల్ల దిద్దిరామయ్య ఆద్వర్యంలో గంగమ్మ తల్లికి బోనాలు చెల్లించి,డప్పు సప్పుడులతో నైవేద్యాన్ని సమర్పించి,తమ మొక్కులు చెల్లించారు,ఈ సంవత్సరంలో వర్షాలు సమృద్ధిగా రావాలని,పాడి పంటలు సమృద్ధిగా కలగాలని,దేవత చల్లగా చూడాలని గంగమ్మ తల్లిని వేడుకొని ఆనందంగా పండుగ జరుపుకున్నారు. గంగమ్మ తల్లి వేడుక గొల్లలు తమ బంధువులను పిలిపించుకొని వేడుకలను ఘనంగా నిర్వహించారు.దిడ్డి వీరబాబు,తిరుమలేశు, విడబోయిన అంజయ్య,కసినబోయిన శీను తదితరులు పాల్గొన్నారు.

# హామీలు గాలికొదిలేసిన ప్రభుత్వాలు

- హుజురాబాద్ మినీ స్టేడియం కోసం బండి సంజయ్‌కి వినతి
- భారతీయ జనతా పార్టీ (బీజేపీ) జిల్లా శాఖ అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి



**హుజురాబాద్,జూన్ 9(పిసిడబ్ల్యూ న్యూస్):**హుజురాబాద్ పట్టణంలో మినీ స్టేడియం ఏర్పాటు చేయాలని కోరుతూ భారతీయ జనతా పార్టీ (బీజేపీ) జిల్లా శాఖ అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి, హుజురాబాద్ పట్టణ శాఖ ఆధ్వర్యంలో సోమవారం కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్‌కు వినతిపత్రం సమర్పించారు. హుజురాబాద్‌లో ఎంతోమంది ప్రతిభావంతులైన క్రీడాకారులు ఉన్నారని, వారికి సరైన మైదానం లేక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారు కేంద్ర మంత్రి దృష్టికి తీసుకెళ్లారు.గత బీఆర్ఎస్, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వాలు ఈ ప్రాంతంలో మినీ స్టేడియం ఏర్పాటు చేస్తామని హామీలు ఇచ్చి, వాటిని అమలు చేయలేక పోయాయని వినతిపత్రంలో పేర్కొన్నారు. హుజురాబాద్ పట్టణంలో మినీ స్టేడియం ఏర్పాటుకు కాలేజీ గ్రౌండ్, హై స్కూల్ గ్రౌండ్‌లు అనుకూలంగా ఉన్నాయని, కేంద్ర ప్రభుత్వ నిధులతో ఆ ప్రాంతాల్లో మినీ స్టేడియం ఏర్పాటుకు తగిన చర్యలు తీసుకోవాలని వారు కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్‌ను కోరారు.ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి మాడ వెంకట్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు ఎర్రబెల్లి సంపత్ రావు, హుజురాబాద్ నియోజకవర్గ మండల అధ్యక్షులు రాముల కుమార్, తూర్పాటి రాజు, సంపెల్లి సంపత్ రావు, కొలగాని రాజు, బైరెడ్డి రమణారెడ్డి, ర్యాకం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# హుజురాబాద్ ఏరియా హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ నల్ల నారాయణరెడ్డికి బీసీ సిటిజన్స్ ఫెడరేషన్ సన్మానం

**హుజురాబాద్,జూన్ 9(పిసిడబ్ల్యూ న్యూస్):**హుజురాబాద్ ఏరియా హాస్పిటల్ సూపరింటెండెంట్‌గా నియమితులైన డాక్టర్ నల్ల నారాయణరెడ్డిని తెలంగాణ బీసీ సిటిజన్స్ ఫెడరేషన్ ఘనంగా సన్మానించింది. ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు చందుపట్ల జనార్ధన్ ఆధ్వర్యంలో హుజురాబాద్ మున్సిపల్ కార్యాలయంలో ఈ సన్మాన కార్యక్రమం జరిగింది.ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ కెంసారపు సమ్మయ్యతో పాటు, బీసీ సిటిజన్స్ ఫెడరేషన్ అధ్యక్షుడు చందుపట్ల జనార్ధన్, ప్రధాన కార్యదర్శి సందేల వెంకన్న మాట్లాడారు. డాక్టర్ నారాయణరెడ్డి నియామకం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ, “వైద్యో నారాయణో హరి” అన్న నానుడిని నిజం చేస్తూ, ఆసుపత్రికి మంచి గుర్తింపు తీసుకురావాలని ఆకాంక్షించారు. ప్రజల ఆరోగ్య పరిరక్షణలో వైద్యుల పాత్ర కీలకమని, సామాన్య ప్రజలకు అందుబాటులో ఉంటూ తమ బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించాలని వారు కోరారు.డాక్టర్ నారాయణరెడ్డి కేవలం సూపరింటెండెంట్‌గానే కాకుండా, ఒక ఆదర్శప్రాయమైన వైద్యాధికారిగా ప్రజల మన్ననలు పొంది, హుజురాబాద్ ప్రాంతానికి సేవలు అందించాలని వక్తలు ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఫెడరేషన్ ఉపాధ్యక్షులు ఆలేటి రవీందర్, కోశాధికారి ఆకుల సదానందం, కార్యదర్శి ఉప్పు శ్రీనివాస్, విలేకరులు ఇప్పకాయల సాగర్, రాఘవుల శ్రీనివాస్, ముషం రమేష్, పల్లె సతీష్, బీసీ నాయకులు సందుపట్ల సదానందం, గరవేనా శ్రీకాంత్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యకు పిలుపు




**హుజురాబాద్,జూన్ 9(పిసిడబ్ల్యూ న్యూస్):**శాలపల్లిలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల (MPPS) ఆధ్వర్యంలో బడిబాట కార్యక్రమం జరిగింది. ప్రధానోపాధ్యాయిని పి. శారద ఇంటింటి సర్వే చేసి, పాఠశాలలో లభించే సౌకర్యాలను తల్లిదండ్రులకు వివరించారు.ఐదేళ్లు పైబడిన విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్చి, వారి భవిష్యత్తుకు బాటలు వేయాలని శారద కోరారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య ఉచితంగా లభిస్తుందని, విద్యార్థుల సంఖ్యను పెంచడం అవసరమని ఆమె నొక్కి చెప్పారు. విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామస్తులు, పద్మశాలి సంఘం అధ్యక్షులు వి. రమేష్ పాల్గొన్నారు. పాఠశాల అభివృద్ధికి, విద్యార్థుల సంఖ్య పెంపునకు అందరూ సహకరించాలని ప్రధానోపాధ్యాయిని శారద విజ్ఞప్తి చేశారు.

# భూపాల్ రెడ్డిపై ఎస్సీ, ఎస్టీ, అట్రాసిటీ నమోదు చేయాలి

- టియుడబ్ల్యూజె(ఐజేయు) దాడుల నియంత్రణ కమిటీ జిల్లా కో కన్వీనర్ బేతమళ్ళ సహాదేవ్ డిమాండ్



**కురవి : జూన్ 09(పి.సి.డబ్ల్యూ న్యూస్):** దళిత విలేకరి గండమాల రోషయ్యనీ జేసిబి తో తొక్కించి చంపుతానని బెదిరించిన అయ్యగారిపల్లి గ్రామానికి చెందిన బజ్జూరి భూపాల్ రెడ్డి పై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని టియుడబ్ల్యూజె (ఐజేయు) మహబూబాబాద్ జిల్లా దాడుల నియంత్రణ కమిటీ కో కన్వీనర్ బేతమళ్ళ సహాదేవ్ డిమాండ్ చేశారు. సోమవారం జర్నలిస్ట్ రోషయ్య పై జరిగిన ఘటనను అడిగి తెలుసుకున్నారు. మహబూబాబాద్ జిల్లా కురవి మండలంలోని అయ్యగారిపల్లి గ్రామ శివారులో మట్టిని అక్రమంగా రవాణా చేస్తున్న సమయంలో జర్నలిస్ట్ వృత్తిలో భాగంగా జర్నలిస్టు రోశయ్య తన సెల్ ఫోన్ తో ఫోటోలు, వీడియోలు తీస్తున్న క్రమంలో మట్టిని అక్రమంగా తరలిస్తున్న అదే గ్రామానికి చెందిన బజ్జూరి భూపాల్ రెడ్డి చెప్పలేని పదాజాలంతో అనుశ్చిత వ్యాఖ్యలతో దూషించడమే కాకుండా బెదిరించి చేతితో దాడి చేసి జేసిబి యంత్రంతో తొక్కించి చంపుతామని దళిత జర్నలిస్ట్ రోషయ్యని బెదిరించిన వ్యక్తిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటి కేసు నమోదు చేయాలని లేనియెడల జర్నలిస్ట్ సంఘం ఆధ్వర్యంలో రోషయ్యకు న్యాయం జరిగేవరకు న్యాయ పోరాటం చేస్తామని బేతమళ్ళ సహాదేవ్ హెచ్చరించారు.

# విద్యార్థి హరి చందన్ కుటుంబానికి ఆర్థిక సాయం చేసి మానవత్వం చాటుకున్న ఆర్కే వెంకటేష్



**హనుమకొండ, జూన్ 9(పిసిడబ్ల్యూ న్యూస్):** ఇటీవల జగన్నాథ్ పూర్ గ్రామంలో, ఎస్సీ కాలనీకి చెందిన హరి చరణ్ అనే విద్యార్థి తండ్రి అకస్మాత్తుగా బావిలో పడి మృతి చెందారు. దీంతో పెద్దది దిక్కును కోల్పోయి శోకసముద్రంలో మునిగిపోయారు. ఈ విషయం తెలుసుకొని, పిఆర్టియు తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, ప్రధానోపాధ్యాయులు రావుల కార్ వెంకటేష్( ఆర్కె), విద్యార్థి హరిచందర్ కుటుంబాన్ని పరామర్శించి, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేసి, ఆర్థిక సహాయం అందజేసి మానవత్వం చాటుకున్నారు. ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సహాయం అందేలా కృషి చేస్తానని ఈ సందర్భంగా పేర్కొన్నారు.

# పంచాయతీ కార్యదర్శుల సమస్యలను పరిక్షించాలి

**జైపూర్ జూన్ 9(పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ పంచాయతీ కార్యదర్శుల జేఏసీ పిలుపు మేరకు పంచాయతీ కార్యదర్శుల యొక్క దీర్ఘకాలిక పెండింగ్ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ జైపూర్ మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల పంచాయతి కార్యదర్శులు ఈరోజు తేది:-09.06.2025 రోజున మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో గౌరవ మండల పరిషత్ అభివృద్ధి అధికారి శ్రీ జి.సత్యనారాయణ రేప్రేసెంటేషన్ ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఎంపిడిఓ ఇట్టి లేఖను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని తెలపడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో జైపూర్ ఎంపిఓ శ్రీపతి బాపు రావు, పంచాయతి కార్యదర్శులు సుమన్, సురేష్, సత్యనారాయణ, ఉదయ్ కుమార్, శ్రీనివాస్, ప్రశాంత్, సాయి కిరణ్, రమాదేవి, తిరుమల, సుప్రియ, జూనియర్ అసిస్టెంట్ మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.



## బీటీ రోడ్డు నిర్మాణం పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే గూడెం

### - కొత్తగా నిర్మించిన సిసి రోడ్డును ప్రారంభించిన ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ

**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి, జూన్ 9 (పిసిడబ్ల్యూ న్యూస్):** సంగారెడ్డి జిల్లా పటాన్చెరు నియోజకవర్గం గుమ్మడిదల మున్సిపల్ పరిధి, గుమ్మడిదల మండల పరిధిలో 12 కోట్ల 10 లక్షల రూపాయలతో చేపట్టనున్న బీటీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన పటాన్చెరు శాసన సభ్యులు శ్రీ గూడెం మహిపాల్ రెడ్డి. అనంతరం గుమ్మడిదల మున్సిపల్ కేంద్రంలోని జాతీయ రహదారి నుండి ఎంపీడీవో కార్యాలయం వరకు 42 లక్షల 50 వేల రూపాయలు అంచనా వ్యయంతో నిర్మించిన సీసీ రోడ్డు ను ప్రారంభించారు. హాజరైన ఎమ్మెల్సీ అంజిరెడ్డి, మాజీ జెడ్పిటిసి కుమార్ గౌడ్, విజయ భాస్కర్ రెడ్డి, ఆత్మ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, మాజీ ప్రజా ప్రతినిధులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బాల కార్మికుల వ్యవస్థ నిర్మూలనకు సమిష్టిగా కృషి చేద్దాం

### - జిల్లా సంక్షేమ శాఖ అధికారి రౌఫ్ ఖాన్



**మంచిర్యాల జిల్లా ప్రతినిధి,జూన్ 9, పిసిడబ్ల్యూ న్యూస్):** మంచిర్యాల జిల్లాలో బాల కార్మికుల వ్యవస్థ నిర్మూలనకు సమిష్టిగా కృషి చేద్దామని జిల్లా సంక్షేమ శాఖ అధికారి రౌఫ్ ఖాన్ అన్నారు. ప్రపంచ బాల కార్మిక వ్యతిరేక దినాన్ని పురస్కరించుకొని జిల్లా కలెక్టర్ ఆదేశాల ప్రకారం భవన నిర్మాణ కార్మికులు, పెయింటర్స్ తో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా సంక్షేమ శాఖ అధికారి మాట్లాడుతూ 18 సంవత్సరాల లోపు పిల్లలను పనిలో పెట్టకూడదు అని, ఎవరైతే 18 సంవత్సరాల లోపు పిల్లలతో పని చేయించినట్లయితే వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఎక్కడైనా బాల కార్మికులు పని చేస్తున్నట్లు కనిపిస్తే ఉచిత నెంబర్ 1098 లో సమాచారం అందించాలని, అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు అందరూ సమిష్టిగా కృషి చేద్దామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏ.ఎల్ ఓ. రామ్మోహన్, డిసిపిఓ ఆనంద్, జిల్లా బాలల పరిరక్షణ విభాగం, చైల్డ్ హెల్ప్ లైన్ సిబ్బంది, భవన నిర్మాణ కార్మికులు, పెయింటర్స్ పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన కుటుంబాన్ని పరామర్శ

### - రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ సభ్యులు మాలోతు నెహ్రూ నాయక్



**డోర్నకల్,జూన్ 09(పి.సి.డబ్ల్యూ న్యూస్):** మండలం దుబ్బతండా గ్రామ పరిధిలో ఇటివలే రోడ్డు ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన మాజీ సర్పంచ్ అజ్మీర బాల్య నాయక్,సాయి కుమార్ కుటుంబాన్ని పరామర్శించి వారి చిత్రపటాన్ని పూలమాల వేసి నివాళులు అర్పించిన రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ సభ్యులు మాలోత్ నెహ్రూ నాయక్. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రమాదంలో తండ్రీకొడుకులు ప్రాణాలు కోల్పోవడం చాలా బాధాకరమని అన్నారు. వారి కుటుంబానికి అన్నివేళల అందుబాటులో ఉంటానని అన్నారు ప్రయాణలు చేసేటప్పుడు ముందు వెనక చూసి వాహనాలు నడపాలి అని అన్నారు.



# కాళేశ్వరం కమిషన్ ఎదుట హాజరైన హరీష్ రావు

- హరీష్ రావును కలిసిన పటాన్ చెరు నియోజకవర్గ బిఆర్ఎస్ నాయకులు
- బిఆర్కే భవన్ వద్ద బిఆర్ఎస్ నేతల నిరసన



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి, జూన్ 9 (పిసిడబ్ల్యూ న్యూస్):** కాళేశ్వరం ప్రాజెక్టుపై జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ విచారణలో భాగంగా ఈరోజు మాజీ మంత్రి హరీష్ రావు బిఆర్కే భవన్‌లో కమిషన్ ఎదుట హాజరుకానున్నారు. ఈ సందర్భంగా తెలంగాణ భవన్‌లో మాజీ మంత్రిని పటాన్ చెరు నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ కోఆర్డినేటర్ ఆదర్శ్ రెడ్డి, నియోజకవర్గ ముఖ్య నాయకులతో కలిసి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఐలాపూర్ మాణిక్ యాదవ్ నాయకులతో కలిసి సమావేశానికి హాజరై,మాజీ మంత్రికి మద్దతుగా మద్దతు తెలిపారు. ఇక బిఆర్కే భవన్ వద్ద హరీష్ రావు విచారణకు హాజరయ్యే సమయంలో పటాన్ చెరు నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ నేతలు అక్కడ నిరసన తెలిపారు. వారు ప్రభుత్వం చేపట్టిన విచారణను రాజకీయ ప్రతీకార చర్యలుగా ఉపయోగిస్తున్నదని ఆరోపించారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ రాష్ట్రాభివృద్ధికి ప్రతీకగా నిలుస్తుందని, దీనిని రాజకీయ లబ్ధికోసం తప్పుదారి పట్టించరాదని డిమాండ్ చేశారు.

# పదవ తరగతి ప్రతిభావంతులకు నగదు పురస్కారాల పంపిణీ చేయనున్న ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

- నియోజకవర్గ ప్రతిభావంతులకు పురస్కారం



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి, జూన్ 9 (పిసిడబ్ల్యూ న్యూస్):** ఇటీవల విడుదలైన పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన ప్రభుత్వ, ప్రైవేటు విద్యార్థినీ విద్యార్థులను ప్రోత్సహించడంలో భాగంగా మంగళవారం పటాన్చెరు డివిజన్ పరిధిలోని జిఎంఆర్ ఫంక్షన్ హాల్ లో నగదు పురస్కారాల పంపిణీ కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా సోమవారం పటాన్చెరు డివిజన్ పరిధిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గ పరిధిలోని ఆయా మండలాల విద్యాశాఖ అధికారులు, ప్రైవేట్ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, కరస్పాండెంట్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం నియోజకవర్గ పరిధిలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలో చదువుతున్న పదో తరగతి విద్యార్థులకు పరీక్షల సమయంలో మానసిక స్థైర్యం పెంపొందించేందుకు వ్యక్తిత్వ వికాస నిపుణులతో శిక్షణ తరగతులు నిర్వహించడంతోపాటు, పరీక్ష సామాగ్రి సైతం అందించడం జరుగుతోందని తెలిపారు. అదే విధంగా, ఫలితాల్లో అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను సైతం ప్రోత్సహించాలన్న లక్ష్యంతో నగదు పురస్కారాల పంపిణీ కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. నియోజకవర్గ పరిధిలోని ప్రతి పాఠశాలలో ప్రథమ, ద్వితీయ, తృతీయ విద్యార్థినీ విద్యార్థులకు పురస్కారాలు అందజేయనున్నట్లు తెలిపారు. విద్యార్థులు, తల్లిదండ్రులు భారీ సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో విద్యాశాఖ అధికారులు పాండురంగం రాథోడ్, నాగేశ్వరరావు నాయక్, పాల్గొన్నారు.

# పురపాలక సంఘం ఆధ్వర్యంలో హుజూరాబాద్‌లో ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమం



**హుజురాబాద్,జూన్ 9(పిసిడబ్ల్యూ న్యూస్):** హుజూరాబాద్ పట్టణాన్ని నివాసయోగ్యమైన, స్థిరమైన మరియు పర్యావరణ అనుకూల నగరంగా అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో చేపట్టిన 100 రోజుల ప్రణాళికలో భాగంగా సోమవారం ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహించారు. పట్టణంలోని 5వ, 7వ వార్డులలో ఉన్న బతుకమ్మ సౌళ్ళు మరియు చిలుకవాగు ప్రాంతంలో ఈ కార్యక్రమాలు జరిగాయి. బతుకమ్మ సౌళ్ళకు వెళ్ళే రోడ్లకు ఇరువైపులా పెరిగిన గడ్డి, చెత్తాచెదారాన్ని తొలగించి, రోడ్లకు అడ్డుగా ఉన్న చెట్లను ట్రిమ్మింగ్ చేశారు. అలాగే, చిలుకవాగులో నీటి ప్రవాహానికి అడ్డుగా ఉన్న గడ్డి మొక్కలు, తుమ్మ చెట్లు, ఇతర చెత్తాచెదారాన్ని జేసీబీలతో తొలగించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సమ్మయ్యతో పాటు, మున్సిపల్ అసిస్టెంట్ ఇంజనీర్ ఎన్. సుధాకర్, సీనియర్ సహాయకులు రవీందర్, రాజయ్య, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ పి. వినయ్, వార్డు అధికారులు, శానిటరీ జవాన్లు రొంటాల సుధీర్, ప్రతాప రాజు, అరెల్లి రమేష్ , టి. కుమారస్వామి, పి. అనిల్ కుమార్, మెప్మా ఆర్పీలు మరియు ఇతర కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.



# టియుసిఐ పెద్దపెల్లి జిల్లా అధ్యక్షులుగా తోకల రమేష్, ప్రధాన కార్యదర్శిగా ఈసంపెల్లి రాజేందర్ ఎన్నిక...




**గోదావరిఖని,జూన్09(పీసీడబ్ల్యూ న్యూస్):** తేదీ 08:06:2025 నాడు గోదావరిఖని ప్రెస్ క్లబ్ లో జరిగిన ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా టియుసిఐ పెద్దపెల్లి జిల్లా ప్రథమ మహాసభలో అధ్యక్షులుగా తోకల రమేష్, కార్యదర్శిగా ఈసంపల్లి రాజేందర్, అధ్యక్షులుగా గుజ్జుల సత్యనారాయణ రెడ్డి ఎన్నిక కావడం జరిగింది. అదేవిధంగా ఉపాధ్యక్షులుగా గూడూరి వైకుంఠం, మార్త రాములు, గొల్లపల్లి చంద్రయ్య సహాయ కార్యదర్శిగా ఆడెపు శంకర్, పుల్లూరి నాగభూషణం, తూళ్ల శంకర్, కోశాధికారిగా ఇనుగాల రాజేశ్వర్, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా బుషిపాక దేవయ్య, మాటేటి పోషం, కలువల రాయమల్లు,కార్యవర్గ సభ్యులుగా మాట్ల సమ్మయ్య, పులిపాక రాజేందర్, చిలుక రాజు, జి నరేష్ లతో మొత్తం 17 మందితో జిల్లా నూతన కార్యవర్గాన్ని ఎన్నిక చేయడం జరిగింది. ఈ సందర్భంగా మహాసభ ఈ క్రింది తీర్మానాలను చేయడం జరిగింది. 1) మోడీ ప్రభుత్వం కగార్ ఆపరేషన్ ను తక్షణమే నిలిపివేయాలి 2) స్కీం వర్కర్ లందరికీ కనీస వేతనాలు చట్టప్రకారం హక్కులు అమలు చేయాలి. 3) రాష్ట్ర ప్రభుత్వం గెజిట్ చేయకుండా నిలిపివేసిన జీవోలను వెంటనే గెజిట్ చేయాలి. 3) పెద్దపెల్లి జిల్లా పరిధి కార్మికులందరినీ బి గ్రేడ్ పరిధిలోకి చేర్చి బి గ్రేడ్ వేతనాలను అమలు చేయాలి. 4) నాలుగు లేబర్ కోడ్లను తక్షణమే నిలిపివేయాలి. 5) పని గంటల పెంపు, అధిక పని భారాన్ని వెంటనే నిలిపివేయాలి. జూన్ 20, 21 తేదీలలో నిజామాబాద్ జిల్లా కేంద్రంలో జరుగు ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా తెలంగాణ రాష్ట్ర ప్రథమ మహాసభలను జయప్రదం చేయాలని పెద్దపెల్లి జిల్లా మహాసభ కార్మిక వర్గానికి పిలుపునిచ్చింది.

# భూ సమస్యలున్న ప్రతి రైతు రెవెన్యూ సదస్సులను వినియోగించుకోవాలి

- జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్



**బయ్యారం/గార్ల, జూన్ 9 (పీసీడబ్ల్యూ న్యూస్):** సోమవారం జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ బయ్యారం, గార్ల, మండలలో ములుకనూరు, కొత్తపేట, లలో జరుగుతున్న గ్రామ రెవెన్యూ సదస్సులను ఆయన సందర్శించారు,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతుల భూ సమస్యల పరిష్కారం కోసం ప్రవేశపెట్టిన భూభారతి నూతన రెవెన్యూ చట్టం లో భాగంగా గ్రామస్థాయిలో రెవెన్యూ కు సంబంధించి భూ సమస్యలను పరిష్కరించేందుకు ఈ సదస్సులను నిర్వహించడం జరుగుతుందని, జూన్ 20 వరకు కొనసాగే ఈ రెవెన్యూ సదస్సులలో రైతులు పాల్గొని తమ భూ సమస్యలను పరిష్కారం కోసం దరఖాస్తు చేసుకోవాన్నారు, గతంలో తమ పరిధిలో లేని అనేక సమస్యలకు ఈ కొత్త చట్టంలో అనేక మార్గాలు ఉన్నాయని తెలిపారు సులభంగా క్షేత్రస్థాయిలో సమస్యలు పరిధిలో పరిష్కరించడం కోసం ప్రవేశపెట్టి మొదటిసారి పైలెట్ ప్రాజెక్టుగా కొనసాగి ప్రస్తుతం రాష్ట్ర వ్యాప్తంగా ఈ సదస్సులు జరుగుతూ ఉన్నాయనీ,జిల్లా వ్యాప్తంగా రెవెన్యూ గ్రామలలో షెడ్యూలు ప్రకారం ముందస్తుగా సమచారం అందించి సదస్సుల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన అన్నారు, కలెక్టర్ వెంట స్థానిక తాహసిల్దార్లు, నాగరాజు, శారద, తదితరులు ఉన్నారు.

# గ్రామీణ ప్రభుత్వ బడులకు పూర్వవైభవాన్ని తీసుకొస్తా: ఆర్కే వెంకటేష్

- రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని మెప్పిస్తా ,ఒప్పిస్తా..
- తరగతి గదికొక ఉపాధ్యాయుడు పిఆర్టియు తెలంగాణ ఎజెండా
- పిఆర్టియు తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు రావుల కార్ వెంకటేష్



**హనుమకొండ, జూన్ 9 (పిసిడబ్ల్యూ న్యూస్):** హనుమకొండ జిల్లా, ఎలుకతుర్తి మండలం ,ఎంపీయుపిఎస్ జగన్నాథ్ పూర్ గ్రామంలో నిర్వహించిన బడిబాట కార్యక్రమాలలో అన్ని సామాజిక వర్గాలకు చెందిన విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు ఉత్సాహంగా పాల్గొని బడిబాటలో అనేక కార్యక్రమాలు నిర్వహించాలని ప్రభుత్వం చేత ఏర్పాటు చేసినటువంటి విద్యా కమిషన్ ప్రణాళిక బద్దంగా కార్యచరణ ప్రణాళిక రూపొందించుకొని ప్రభుత్వ బడులను ప్రతిష్టాత్మకంగా అన్ని మౌలిక సదుపాయాలను కల్పిస్తూ,అభివృద్ధి పరిస్తే తమ పిల్లలందరినీ ప్రైవేటు పాఠశాలకు పంపకుండా ప్రభుత్వ పాఠశాలకే పంపుతామని ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు రావుల కార్ వెంకటేష్ (ఆర్కే) పి ఆర్ టి యు తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు మాట్లాడుతూ.. నేడు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దగ్గర పని చేయుచున్నటు వంటి ఉన్నతాధికారులందరూ గవర్నమెంట్ పాఠశాలలోచదివి ఉన్నత స్థానంలో ప్రజలకు సేవలు అందిస్తున్నారు. అదేవిధంగా నేడు కూడా అన్ని సామాజిక వర్గాలకు సంబంధించిన విద్యార్థులు అందరూ తప్పకుండా ప్రతిష్టాత్మకంగా,గుణాత్మకంగా ఆటల పాటలతో అన్ని మౌలిక సదుపాయాలు కల్పిస్తానని తరగతి గదికి ఒక ఉపాధ్యాయుడు వచ్చే విధంగా ప్రభుత్వంతో మెప్పించి ,ఒప్పించి ప్రైవేటు పాఠశాలలకు దీటుగా పోషక విలువలతో కూడిన ఆహారాన్ని నాణ్యమైన విద్యను ,ఆటలను అవసరమైతే జిల్లా స్థాయిలో ఉండే అథ్లెటిక్స్ కోచ్లను పాఠశాలకు తీసుకొచ్చి ఆహ్లాదకరమైన వాతావరణము అభివృద్ధిపరిచి పూర్వ వైభవాన్ని తీసుకొస్తానని గ్రామ ప్రజలందరికీ చాలెంజ్ విసిరారు. స్పందించిన గ్రామస్తులు అంకితభావంతో పనిచేస్తున్న మీలాంటి ఉపాధ్యాయుల వల్ల మా గ్రామము మా గ్రామంలో చదువుతున్న విద్యార్థులు బాగుపడతారని హర్షాతిరేకాలు వ్యక్తం చేశారు. గ్రామ మాజీ సర్పంచులు వార్డు మెంబర్లు,పంచాయతీ కార్యదర్శి , సిబ్బంది ,గ్రామ మహిళా సమైక్య అధ్యక్షురాలు,గ్రామ కమిటీ చైర్మన్లు యువత, ఉపాధ్యాయులు,రిటైర్డ్ ఉద్యోగులు,అంగన్వాడీ టీచర్లు, అమ్మఆదర్శ పాఠశాల అధ్యక్షురాలు భాగ్య సమ్మయ్య ,మాజీ చైర్మన్ పుష్ప ఎస్ఎంసి మాజీ చైర్మన్ కంది రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొని కార్యక్రమం విజయవంతం చేశారు.

# రూ.2.99 లక్షల కోట్లతో అమృత్ 2 అమలు చేస్తున్నాం...

**● అమృత్ 1, అమృత్ 2 కింద తెలంగాణలో మొత్తం 6 వేల 876 కోట్లు ఖర్చు చేస్తున్నాం.**

**● ఇంటింటికీ నీళ్లు, డ్రైనేజీ సదుపాయాలు కల్పించడమే లక్ష్యం ● కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ వెల్లడి ● చొప్పదండిలో రూ.36.3 కోట్ల వ్యయంతో 'వాటర్ ఇంప్రూవ్ మెంట్' స్కీంకు కేంద్ర మంత్రి శంకుస్థాపన ● స్థానిక ఎమ్మెల్యేతో కలిసి భూమిపూజ చేసిన బండి సంజయ్**







**చొప్పదండి,జూన్09(పీసీడబ్ల్యూ న్యూస్):** అమృత్ 2 పథకం కింద దేశవ్యాప్తంగా పట్టణాల్లో నివసించే వారికి నీళ్లను అందించేందుకు రూ.2 లక్షల 99 వేల కోట్లు ఖర్చు చేస్తున్నట్లు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ వెల్లడించారు. ఇందులో కేంద్ర వాటా కింద 76 వేల 760 కోట్ల రూపాయలను కేటాయించినట్లు తెలిపారు. మిగిలిన మొత్తాన్ని ఆయా రాష్ట్రాలు, నగర పాలక సంస్థలు సమీకరించుకుంటున్నాయని పేర్కొన్నారు. అందులో భాగంగా అమృత్ 1, అమృత్ 2.0 కింద తెలంగాణలో మొత్తం 6 వేల 876 కోట్లు ఖర్చు చేస్తున్నట్లు తెలిపారు. ఈరోజు చొప్పదండి పట్టణంలోని నల్లాలబావి వద్ద స్థానిక ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, మాజీ ఎమ్మెల్యే బొడిగె శోభ తో కలిసి రూ.36.3 కోట్ల వ్యయంతో 'వాటర్ ఇంప్రూవ్ మెంట్' స్కీంకు కేంద్ర మంత్రి శంకుస్థాపన చేశారు. అందులో భాగంగా భూమి పూజ చేశారు. శిలాఫలకాన్ని ప్రారంభించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ ఏమన్నారంటే...చొప్పదండి మున్సిపాలిటీలో ప్రతి ఒక్కరికీ సరిపడ నీళ్లను అందించాలనే లక్ష్యంతో అమృత్ 2 పథకం కింద 36 కోట్ల 30 లక్షల రూపాయల నిధులతో పైప్ లైన్, వాటర్ సంప్ ఇతర పనులను చేపట్టేందుకు ఈరోజు నల్లాల బావివద్ద స్థానిక ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, మాజీ ఎమ్మెల్యేతో కలిసి శంకుస్థాపన కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం చాలా ఆనందంగా ఉంది. 2015 జూన్ 25న ప్రారంభమైన అమృత్ 1 పథకం కింద (2015-16 నుండి 2019-20 వరకు) కేంద్ర ప్రభుత్వం తన వాటాకింద ఖర్చు 50 వేల కోట్ల రూపాయలు ఖర్చు చేసింది. అమ్రుత్ స్కీం ద్వారా దేశవ్యాప్తంగా ఇప్పటి వరకు 1 కోటి 34 లక్షల నీటి కనెక్షన్‌లు అందించగలిగినం. 1 కోటి 2 లక్షల మురుగునీటి కనెక్షన్‌లు అందించాం. వీటితోపాటు 2 వేల 411 పార్కులను అభివృద్ధి చేసుకోగలిగినం. 62 లక్షల 78 వేల ఎల్ఈడీ లైట్లను మార్చుకోగలిగినం. అట్లాగే 2021లో అమృత్ 2.0 పథకం ప్రారంభమైంది. ఐదేళ్లపాటు ఈ పథకం అమలులో ఉంటుంది. ఈ స్కీం కింద కేంద్ర, రాష్ట్రాలు, మున్సిపాలిటీల భాగస్వామ్యంతో ఈసారి 2 లక్షల 99 వేల కోట్ల రూపాయల ఖర్చు చేయాలని నరేంద్రమోదీ గారి ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ఇందులో కేంద్ర వాటా కింద 76 వేల 760 కోట్ల రూపాయలను కేటాయించబోతున్నం. మిగిలిన మొత్తాన్ని ఆయా రాష్ట్రాలు, నగర పాలక సంస్థలు సమీకరించుకోవాల్సి ఉంది.మన రాష్ట్రం విషయానికొస్తే.... అమృత్ 1, అమృత్ 2.0 కింద మొత్తం 6 వేల 876 కోట్లు ఖర్చు చేయబోతున్నం. ఇందులో కేంద్ర వాటా 3 వేల 591 కోట్ల 72 లక్షల రూపాయలు. రాష్ట్ర వాటా కింద 2 వేల 614 కోట్ల 82 లక్షల రూపాయలు. ఎంపిక చేయబడిన మున్సిపాలిటీల వాటా 669 కోట్ల 85 లక్షల రూపాయలు. అమృత్ 1 కింద 11 వందల 53 కోట్లు, అమృత్ 2 కింద 2వేల 438 కోట్ల రూపాయలను నరేంద్రమోదీగారి ప్రభుత్వం కేటాయించింది.ఉమ్మడి కరీంనగర్ జిల్లా విషయానికొస్తే అమృత్ 1, అమృత్ 2 కింద మొత్తం 852 కోట్ల 11 లక్షల రూపాయలు కేటాయించినం. అందులో కేంద్ర వాటా 481 కోట్ల 19 లక్షలు, రాష్ట్ర ప్రభుత్వ వాటా 297 కోట్ల 55 లక్షలు, మున్సిపాలిటీల వాటా 73 కోట్ల 37 లక్షలు. అందులో భాగంగానే ఈరోజు చొప్పదండి మున్సిపాలిటీలో అమృత్ 2 కింద 36 కోట్ల 30 లక్షల రూపాయల నిధులతో ఇంటింటికీ నీళ్లు అందించాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. ఇందులో కేంద్ర ప్రభుత్వం 17 కోట్ల 89 లక్షలు, రాష్ట్రం వాటా 15 కోట్ల 11 లక్షలు, మున్సిపాలిటీ వాటా 3 కోట్ల 30 లక్షలు. ఈ పథకము ద్వారా నల్లాల బావివద్ద వాటర్ సంప్, 46.21 కిలోమీటర్ల మేరకు పైప్ లైన్ నిర్మాణంతోపాటు 1500 కె ఎల్, ఈ ఎల్ బి ఆర్ కం ఈ ఎల్ ఎస్ ఆర్, లను ఏర్పాటు చేస్తున్నాం. ఈ స్కీం ద్వారా 2 వేల 800 నల్లా కనెక్షన్లకు నీటిని సరఫరా చేయబోతున్నాం.నిజానికి మన దేశంలో 40 శాతం జనాభా పట్టణాల్లోనే నివసిస్తోంది. 2047 నాటికి ఈ సంఖ్య 50 శాతం కంటే ఎక్కువ కాబోతోంది. పట్టణాల్లో నివసించే వారికి రోజుకు సగటున ప్రతి వ్యక్తికి 136 లీటర్ల నీళ్లు అవసరం. కానీ 60 నుండి 69 లీటర్ల నీరు మాత్రమే అందుతోంది. దీనిని ద్రుష్టిలో ఉంచుకుని మన ప్రియతమ ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఎంతో దూరద్రుష్టితో నగరాలు, పట్టణాల్లో నివసించే ప్రతి ఇంటికీ సరిపడా నీటిని అందించంతోపాటు, డ్రైనేజీ సౌకర్యం కల్పించి నీటి భద్రతా నగరాలుగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో అమృత్ (అటల్ మిషన్ ఫర్ రిజువెనేషన్ అండ్ అర్బన్ ట్రాన్స్‌ఫర్మేషన్) పథకాన్ని ప్రారంభించారు.వాస్తవానికి చొప్పదండిలో ఎప్పుడో ఈ స్కీంను స్టార్ట్ చేయాల్సి ఉండే. గత ప్రభుత్వం సహకరించకపోవడంవల్ల ల్యాండ్ కేటాయించలేదు. లేకుంటే ఈ స్కీం ఇప్పటికే ప్రారంభమయ్యేది.ఇయాళ అన్ని అడ్డంకులను అధిగమించి పథకం పనులకు శ్రీకారం చుట్టడం చాలా ఆనందంగా ఉంది. వచ్చే ఏడాది చివరి నాటికి ఈ పనులను పూర్తి చేసి చొప్పదండి ప్రజలకు ఇంటింటికీ సరిపడా నీళ్లు అందించాలని లక్ష్యంగా పెట్టుకున్నాం.నేను ఎంపీగా ఉన్న సమయంలో స్మార్ట్ సిటీ, అమ్రుత్ నిధులు రావడం కరీంనగర్ పార్లమెంట్ ను అభివృద్ధి చేసుకునే అవకాశం లభించడం ఆనందంగా ఉంది. దీంతోపాటు సీఆర్ఐఎఫ్, ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో రోడ్లను నిర్మిస్తున్నాం. ఇవిగాకుండా రాష్ట్ర ప్రభుత్వంతో కలిసి అనేక అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తున్నాం. చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఏమన్నారంటే,కేంద్ర ప్రభుత్వ సహకారంతో చొప్పదండి పట్టణ ప్రజలకు ఇంటింటికీ నీటిని సరఫరా చేయబోతున్నాం. అతి త్వరలోనే చొప్పదండి ప్రజల దాహార్తిని తీర్చబోతున్నాం. కేంద్ర మంత్రి బండి సంజయ్, సీఎం రేవంత్ రెడ్డి సహకారంతో చొప్పదండి నియోజకవర్గాన్ని అభివృద్ధిలో రాష్ట్రంలోనే ఒక మోడల్ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతాం.

# సర్కారు బడుల్లో చదివిస్తేనే పిల్లలకు బంగారు భవిత

**● పభుత్వ పాఠశాలల్లో చదివిన వారెందరో ఈ దేశానికి దిక్సూచి అయ్యారు... ● తల్లిదండ్రుల ఆలోచన విధానంలో మార్పు రావాలి ● ప్రభుత్వ ఉపాధ్యాయుల మేధాశక్తిని ప్రభుత్వం కల్పిస్తున్న ప్రోత్సాహకాలను సద్వినియోగం చేసుకోవాలి ● శాంతినగర్‌లో అధికారులు స్థానికులతో కలిసి బడిబాట కార్యక్రమం నిర్వహించిన సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి ● నూతనంగా చేరిన పదిమంది విద్యార్థులకు స్కూలు బ్యాగులు పంపిణీ చేసిన సుడా చైర్మన్...**







**కరీంనగర్,09(పీసీడబ్ల్యూ న్యూస్):** సర్కారు బడుల్లో చదివే విద్యార్థులకు బంగారు భవిష్యత్తు ఉంటుందని పోటీ పరీక్షల్లో ర్యాంకులు సాధించిన ఉపాధ్యాయుల సమక్షంలో విద్యను అభ్యసించే అవకాశం ప్రభుత్వ పాఠశాలల్లోనే ఉంటుందన్న విషయం తల్లిదండ్రులు గ్రహించాలని సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు.బడిబాట కార్యక్రమంలో భాగంగా సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి స్వంత ప్రచార వాహనంతో ప్రచారం చేస్తూ ప్రభుత్వ పాఠశాలల ప్రాధాన్యతను వివరిస్తూ కొత్తగా చేరిన పది మంది విద్యార్థులకు ప్రోత్సాహకంగా స్కూల్ బ్యాగులు స్వయంగా పంపిణీ చేశారు.శాంతినగర్ లో జిల్లా విద్యాధికారి మొండయ్యతో కలిసి అధికారులు స్థానికులు తల్లిదండ్రులతో ఏర్పాటు చేసిన సమావేశంలో సుడా చైర్మన్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాల యొక్క ప్రాధాన్యతను తల్లిదండ్రులు గుర్తించాలని ఈ దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపించిన మేధావులు అన్ని రంగాలకు చెందిన వారు ఎక్కువ శాతం ప్రభుత్వ పాఠశాలల్లో చదివిన వారే అని పేర్కొన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తరువాత పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పనకు చర్యలు చేపట్టామని రాబోయే రోజుల్లో ఇంకా మెరుగైన సౌకర్యాలు ఈ ప్రభుత్వం కల్పిస్తుందని నరేందర్ రెడ్డి అన్నారు. చింతకుంట శాంతినగర్ గాంధీనగర్ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పలు సమస్యలను నరేందర్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు.వెంటనే స్పందించిన నరేందర్ రెడ్డి బాత్రూంలు వంటశాలల లాంటి సమస్యలు సుడా నిధులతో పరిష్కరిస్తామని క్లాస్ రూంలు,ప్రహరీ గోడకు సంభందించి కలెక్టర్ తో చర్చించి పరిష్కరిస్తానని నరేందర్ రెడ్డి పేర్కొన్నారు ఈ నెల 19 వ తేదీ వరకు ఈ కార్యక్రమాన్ని అన్ని ప్రాంతాలలో కొనసాగిస్తామని నరేందర్ రెడ్డి తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఎంఈవో ఆనందం, ప్రధానోపాధ్యాయులు స్థానిక నాయకులు మడుపు మోహన్,శ్రవణ్ నాయక్, లక్ష్మీనారాయణ,అనిల్ కుమార్,సుజాత, నిర్మల,రంగానాయక్, సత్యం గౌడ్,అజీమ్ నూర్,జమీర్ ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## రాజీవ్ యువ వికాస పథకం ఎలాంటి షరతులు లేకుండా ఇవ్వాలి

**మంచిర్యాల 09(పీసీడబ్ల్యూ న్యూస్):** మంచిర్యాల్ జిల్లా కేంద్రంలో అర్హులకు మాత్రమే రాజీవ్ యువ వికాసం పథకం వెంటనే అందించాలని మంచిర్యాల జిల్లా బిజెపి అధ్యక్షుడు వెంకటేశ్వర్ గౌడ్ జిల్లా కలెక్టర్ కు సోమవారం వినతిపత్రం అందజేశారు. ఆయన మాట్లాడుతూ రాజీవ్ యువ వికాసం కోసం దరఖాస్తు చేసుకున్న అర్హులకు సివిల్ స్కోర్, ఎలాంటి షరతులు లేకుండా పథకాన్ని వెంటనే అందించాల న్నారు. అర్హులు కానీ ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులను జాబితా నుంచి తొలగించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరిగింది



# ఇందిరమ్మ రాజ్యంలోని పేద ప్రజల సొంత ఇంటి కల సాకారం

**● అర్హులైన ప్రతీ ఒక్కరికి దశల వారిగా ఇందిరమ్మ ఇల్లు కేటాయిస్తాం**





**హన్మకొండ, జూన్ 9 (పిసిడబ్ల్యూ న్యూస్):** ఇందిరమ్మ రాజ్యంలోనే పేద ప్రజల స్వంత ఇంటి కల సాకారం అవుతుందని వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు అన్నారు. సోమవారం పేదవారి సొంతింటి కల నెరవేర్చాలనే లక్ష్యంతో హన్మకొండ అంబేద్కర్ భవన్ నందు వర్ధన్నపేట నియోజకవర్గం 13 డివిజన్ల పరిధిలోని 1,2,3,43,44,45,46,55,56,64,65,66 డివిజన్ల పరిధిలోని ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు సుమారు 750 మందికి మంజూరు పత్రాలను మేయర్ గుండు సుధారాణి, మున్సిపల్ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే తో కలిసి వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు అందజేశారు. తొలుత ఎమ్మెల్యే నాగరాజుని కమిషనర్ అశ్విని తానాజీ వాకడే, మేయర్ గుండు సుధారాణి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సత్కరించి ఘన స్వాగతం పలికారు. అనంతరం డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ.. తెలంగాణ ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా 22వేల 500కోట్లతో 4లక్షల 50వెల ఇళ్ల నిర్మాణం చేపట్టిందని తెలిపారు. అందులో భాగంగా వర్ధన్నపేట నియోజకవర్గంలో 175కోట్లతో 3వేల 500ఇల్లు నిర్మించబోతున్నట్లు వెల్లడించారు. ఇందులో ఒక్కో ఇంటికి 5లక్షల చొప్పున 4 విడతలలో నేరుగా లబ్ధిదారు ఖాతాలలో జమ చేయనున్నట్లు తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక రాజకీయాలకు అతీతంగా, అత్యంత పారదర్శకంగా జరిగిందని అన్నారు. అధికారులు గ్రామాలలో లబ్ధిదారులను, గ్రామస్తులను వెంట పెట్టుకొని ఒకటికి రెండుసార్లు సర్వే చేసి ఎంపిక చేశారాని అన్నారు. నియోజకవర్గంలో మొత్తం 20వేల దరఖాస్తులు వస్తే 8వేల మందిని అర్హులుగా గుర్తించారాని తెలిపారు. అయితే అందరికీ ఒకేసారి ఇల్లు రావని, మొదటి విడతలో రాని వాళ్లకు రెండవ విడతలో అవకాశం వస్తుందని వివరించారు. ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, అధైర్యపడవద్దని అర్హులైన వారికీ ఇల్లు ఇచ్చే బాధ్యత నాదని హామీ ఇచ్చారు. ఇందిరమ్మ ఇళ్ల విషయంలో ఎవరైనా డబ్బులు ఇచ్చనట్లు తెలిస్తే ఇల్లు రద్దు చేసి డబ్బులు తీసుకున్న వారిని కచ్చితంగా జైలు పంపిస్తా అన్నారు. అవినీతికి ఆస్కారం లేకుండా ప్రభుత్వ సంక్షేమ పథకాలను పేద ప్రజలకు అందించడమే తన లక్ష్యం అని స్పష్టం చేశారు. గత ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ ల పేరుతో ప్రజలను మోసం చేసిందని విమర్శించారు. కాంగ్రెస్ పపాలనలో ఇప్పుడు ఎక్కడ అవినీతికి ఆస్కారం లేకుండా ఒక్క రూపాయి ఖర్చు లేకుండా నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. ఒక్క రూపాయి ఖర్చు లేకుండా ప్రభుత్వ పథకాలను ప్రజలకు అందించాలనే సంకల్పంతో పని చేస్తున్నని అన్నారు. దేశంలో ఎక్కడ లేని విధంగా ఒక్క తెలంగాణ రాష్ట్రంలోనే తెల్ల రేషన్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికి ఉచితంగా సన్న బియ్యం అందించడం జరుగుతుందని పేర్కొన్నారు. దేశంలో ఏక కాకంలో 21 వేల కోట్లు రుణమాఫీ చేసిన ఘనత తమ ప్రజా ప్రభుత్వానికే దక్కుతుందని స్పష్టం చేశారు. సన్నాలు పండిస్తున్న రైతులను ప్రోత్సహిస్తూ క్వింటాకు 500 బోనస్, రైతు భరోసా, మహిళల కోసం ఉచిత బస్సు సౌకర్యం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ వంటి అనేక సంక్షేమ పథకాలను రాష్ట్ర ప్రభుత్వం అద్భుతంగా కొనసాగిస్తుందని తెలియజేశారు. రాష్ట్ర ప్రభుత్వంపై రూ. 8లక్షల కోట్ల అప్పు ఉన్నా వాటికీ మిత్తిలు, వాయిదాలు చెల్లీస్తూ, ఇటు సంక్షేమ పథకాలను అటు అభివృద్ధి పనులను కొనసాగిస్తోందని దీనిని ప్రజలు అర్థం చేసుకోవాలని కోరారు. గత 10 బిఆర్ఎస్ ప్రభుత్వం దోచుకున్న సొమ్ము అంతా సోషల్ మీడియాలో పెట్టి కాంగ్రెస్ పార్టీ మీద బుద్ధి జల్లే ప్రయత్నం చేస్తుందని విమర్శించారు. తెలంగాణ ప్రజలు మీ మాటలు విని మోసపోవడానికి ఎవరు లేరు మా నాయకుడు రేవంత్ రెడ్డి ని విమర్శించే ముందు ఒకసారి నిన్ను నువ్వు ఆలోచించుకో కవిత తస్మాత్ జాగ్రత్త నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడకుంటే తెలంగాణ సమాజం మిమ్మల్ని ఎవరు క్షమించరు అయ్యా బిడ్డ కలిసి ఆడుతున్న నాటకాలన్నీ ప్రజలందరూ గమనిస్తున్నారు మీ పార్టీకి పుట్టగతులు లేకుండా ప్రజలు తగిన బుద్ధి చెప్పిన కూడా మీకు సిగ్గు రావడంలేదన్నారు. పేదవారు ఇల్లు కట్టుకునేందుకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా విధంగా ఇసుక పాలసీ తీసుకుని వచ్చి ప్రభుత్వమే ఇసుక తీసుకోవచ్చి కేవలం రవాణా ఖర్చు తో లబ్ధిదారులకు ఇసుక అందించే విధంగా కృషి చేస్తుంది అన్నారు. అలాగే మీకు ఏ సమస్య ఉన్న నా డయల్ యువర్ ఎమ్మెల్యే 8096107107 కి ఫోన్ చేసి మీ సమస్య తెలియజేసే త్వరితగతన మీ సమస్య పరిష్కరించే విధంగా కృషి చేస్తాను అన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ వెంకట్ రెడ్డి, హౌసింగ్ డిఈ, ఇతర అధికారులు, కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు, మహిళలు పాల్గొన్నారు.

# హరీష్ రావు కాళేశ్వరం కమిషన్ ఎదుట పూర్తి ఆధారాలతో విచారణకు హాజరు

● పటాన్‌చెరు నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకుడు మాదిరి ప్రిథ్వీరాజ్





**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి, జూన్ 9 (పిసిడబ్ల్యూ న్యూస్):** కాళేశ్వరం ప్రాజెక్టుపై జస్టిస్ పీసీ ఘోష్ ఆధ్వర్యంలోని కమిషన్ విచారణ సందర్భంగా, మంగళ వారం బీఆర్‌కే భవన్‌లో హాజరైన మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే శ్రీ హరీష్ రావు ని తెలంగాణ భవన్‌లో పటాన్‌చెరు నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకులు మాదిరి ప్రిథ్వీరాజ్, బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు కలిశారు. ఈ సందర్భంగా, బీఆర్‌కే భవన్ వద్ద పటాన్‌చెరు నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకులు ప్రభుత్వ చర్యలపై నిరసన తెలిపారు. వారు కమిషన్‌ను రాజకీయ ప్రత్యర్థులపై ప్రతీకారంగా ఉపయోగిస్తున్నారని విమర్శించారు. కాళేశ్వరం ప్రాజెక్టు రాష్ట్ర అభివృద్ధికి ఒక ప్రతీకగా నిలిచిందని, దానిపై జరుగుతున్న దుష్ప్రచారం బాధాకరమని పేర్కొన్నారు. నిరసనలో పటాన్‌చెరు నియోజకవర్గ కోఆర్డినేటర్ ఆదర్శ్ రెడ్డి, కార్పొరేటర్ మెట్టు కుమార్, మాజీ మున్సిపల్ చైర్పర్సన్ సోమిరెడ్డి రెడ్డి, కొలన్ బాల్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ తొంట అంజయ్య అనేక మంది బీఆర్ఎస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు. మాజీ మంత్రి హరీష్ రావు మాట్లాడుతూ, కాళేశ్వరం ప్రాజెక్టుకు అవసరమైన అన్ని అనుమతులు తీసుకున్న తర్వాతే పనులు ప్రారంభించాం. డీపీఆర్ లేకుండా కేంద్ర ప్రభుత్వం ఎలా అనుమతులు ఇస్తుంది? కొన్ని వర్గాలు ప్రాజెక్టును పౌరుల దృష్టిలో అప్రతిష్టకు గురిచేయాలనే ఉద్దేశంతో తప్పుడు ప్రచారం చేస్తున్నాయి, అని అన్నారు. పూర్తి ఆధారాలు, డాక్యుమెంట్లతో ఈ విషయాన్ని కమిషన్ ఎదుట వివరించానని ఆయన తెలిపారు.

# ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ ఇళ్లకు శంకుస్థాపన

● కురవి మండల కార్యదర్శి ఆవిరే మోహన్ రావు

● కాంగ్రెస్ పార్టీ టౌన్ అధ్యక్షులు నారాయణ రాజేందర్ కుమార్

● ఆత్మ కమిటీ చైర్మన్ నల్లు సుధాకర్ రెడ్డి

● కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు ఎర్ర నాగేశ్వరావు



**కురవి, జూన్ 09(పిసిడబ్ల్యూ న్యూస్):** కురవి మండల కేంద్రంలో ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ళపథకం కింద నూతన ఇళ్లకు శంకుస్థాపన కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో కురవి మండల కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఆవిరె మోహన్ రావు, టౌన్ కాంగ్రెస్ అధ్యక్షులు నారాయణ రాజేందర్ కుమార్ శిలాపై కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, "ప్రతి పేద కుటుంబానికి స్వంత ఇంటి కలను నెరవేర్చేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం సంకల్పంతో ముందుకు వెళ్తుంది. ఇందిరమ్మ ఇళ్ల పథకం పునఃప్రారంభం దిశగా ఇది ఒక కీలక అడుగు. గడచిన దశాబ్దంలో నిర్లక్ష్యం పాలైన ఇళ్ల కలలు కాంగ్రెస్ పాలనలో నెరవేరుతున్నాయి" అని పేర్కొన్నారు. కార్యక్రమంలో కురవి గ్రామ ఈవో విజయలక్ష్మి,ఆత్మ కమిటీ చైర్మన్ నల్లు సుధాకర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు ఎర్ర నాగేశ్వరరావు, కురవి ఆలయ ధర్మకర్త బాలగాని శ్రీనివాస్, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు కామిండ్ల వీరన్న, బాదె వీరభద్రం, తరాల వీరన్న, మిర్యాల లక్ష్మయ్య, కలగూర నాగరాజు, కలగూర లావణ్య, వద్దుల ప్రశాంత్ రెడ్డి, బూరుగుల కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# నేడు బీసీ రిజర్వేషన్ సదస్సుకు తీన్మార్ మల్లన్న రాక

**ఖమ్మం, జూన్ 9 (పిసీడబ్ల్యూ న్యూస్ ప్రతినిధి) :** ప్రెస్ క్లబ్ లో పొడకంటి రాంబాబు అధ్యక్షతన 42% బీసీల రిజర్వేషన్ అమలు కొరకు జూన్ 10న ఖమ్మంలో ఎంబి గార్డెన్ లో జరుగు సదస్సు జయప్రదం కోరుతూ ప్రెస్ మీట్ నిర్వహించడం జరిగినది. ముఖ్యఅతిథిగా హాజరైన అటువంటి పాల్వంచ రామారావు మాట్లాడుతూ. ఎమ్మెల్సీ అయినటువంటి తీన్మార్ మల్లన్న ఈ సదస్సుకు హాజరు కావడం హర్షించదగ్గ విషయమని బీసీలు గనుక ఈ 42 రెండు శాతం రిజర్వేషన్ను దక్కించుకోకపోతే అంతకంటే పేదరికం అంతకంటే అవమానము ఏముండదని ఇకనైనా రాజకీయాలకు అతీతంగా బీసీ సమాజం ఐక్యం కావాల్సిన సందర్భం ఉంది కనుక దానిలో భాగంగా జరిగే ఈ సదస్సును బహుజన ప్రజానీకం అందరూ జయప్రదం చేయాలి అని అన్నారు . పసుపులేటి నాసరయ్య మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలోని భయంకరమైన కుల వ్యవస్థ కొనసాగుతుందని ఒకటి రెండు కులాల మధ్యనే రాజ్యం బందీ అయిపోయిందని వాపోయారు మనం ఐక్యమయ్యేందుకు జరుగు బహుజన సదస్సులను జయప్రదం చేయాల్సిన బాధ్యత ప్రతి బీసీ బిడ్డపై ఉంది అని అన్నారు . ముదిరాజ్ రాష్ట్ర నాయకులు లింగనబోయిన లక్ష్మణ్ రావుల హనుమంతరావు మాట్లాడుతూ బీసీలు తక్షణమే కమ్మారెడ్లు యలమలు పార్టీలను విడకపోతే మన జాతులకు మనము ద్రోహం చేసిన వాళ్లమవుతామని తక్షణమే ఆ పార్టీలను వీడాలని సూచించారు . జరగబోయే ఈ సదస్సును ముదిరాజ్ సోదరులు జయప్రదం చేయాలని కోరారు . తీన్మార్ మల్లన్న టీం ఖమ్మం జిల్లా అధ్యక్షులు పెద్దప్రోలు కోటేశ్వరరావు మాట్లాడుతూ తీన్మార్ మల్లన్న తో పాటు రిటైర్ జస్టిస్ చంద్ర కుమార్ కూడా బీసీ రిజర్వేషన్ సదస్కు రావటం ఆశించదగ్గ విషయమని ఈ సదస్సు ద్వారా ఈ రాష్ట్రానికి ఈ దేశానికి ఖమ్మం జిల్లా బహుజన ప్రజానీకం ఒక సంకేతం ఇవ్వబోతుందని అన్నారు . ఈ కార్యక్రమంలో టీవీ రాజు , పెళ్లూరి విజయ్ కుమార్ తదిరులు పాల్గొన్నారు .






# కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్దుతున్న ప్రభుత్వం

● రేణుకుంట్ల శివకుమార్




**హనుమకొండ, జూన్ 9 (పిసిడబ్ల్యూ న్యూస్):** ప్రభుత్వ పాఠశాలలను కార్పొరేటర్ పాఠశాలలకు దీటుగా కాంగ్రెస్ ప్రభుత్వం తీర్చిదిద్దుతోందని 35వ డివిజన్ అధ్యక్షుడు రేణి కుంట్ల శివకుమార్ అన్నారు. సోమవారం35వ డివిజన్ లో ఏర్పాటు చేసిన బడిబాట కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు రేణుకుంట్ల శివకుమార్ మాట్లాడుతూ..ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యారంగంపై ప్రత్యేక దృష్టి పెట్టారు కార్పొరేట్ స్కూల్ లకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను ఇది తీర్చిదిద్దుతున్నాడని, రాష్ట్రంలో మునుపెన్నడూ లేని విధంగా పాఠశాలలు ప్రారంభం కాకముందే విద్యార్థులకు పుస్తకాలు, నోట్ పుస్తకాలు, యూనిఫామ్స్, పాఠశాలలకు పంపడం.. చూస్తుంటే ముఖ్యమంత్రికి విద్యారంగంపై ఉన్నటువంటి శ్రద్ధ వ్యక్తం అవుతుందన్నారు. మన శివనగర్ పాఠశాలలో ఉన్నటువంటి కొన్ని చిన్న చిన్న సమస్యలపై కూడా మన మంత్రి కొండా సురేఖ దృష్టికి తీసుకు వెళ్లడం జరిగిందని, త్వరలోనే ఆ యొక్క సమస్యలు పరిష్కారం చేస్తానని చెప్పడం జరిగిందని 35వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రేణుకుంట్ల శివకుమార్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శివనగర్ ప్రభుత్వ ఉన్నత ఉన్నత పాఠశాల హెడ్ మాస్టర్ నరేంద్ర టి పి సి సి కార్యదర్శి కొత్తపెల్లి శ్రీనివాస్, 35 డివిజన్ కార్పొరేటర్ గా పోటీ చేసిన ఇండిపెండెంట్ అభ్యర్థి మెరుగు అశోక్ డిహెచ్ పిఎస్ జిల్లా అధ్యక్షులు సంగి ఎలందర్ గడ్డం రవి, కాంగ్రెస్ నాయకులు సోమన్న సిపిఐ నాయకులు రాచర్ల రాజేందర్ పాఠశాల ఉపాధ్యాయుల బృందం పాల్గొన్నారు

# ఎమ్ఆర్‌పిఎస్ 31 ఏళ్ల సుదీర్ఘ పోరాట యాత్ర

● గ్రామ గ్రామాన జెండా ఆవిష్కరణ, విజయోత్సవాలు ఘనంగా నిర్వహించాలి

● ఎమ్ఆర్‌పిఎస్ నియోజకవర్గ కన్వీనర్ అలిగే జీవన్




**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి, జూన్ 8 (పిసిడబ్ల్యూ న్యూస్):** దేశ వ్యాప్తంగా బహుజనుల హక్కుల కోసం అనేక పోరాటాలు సాగించిన మాదిగ రిజర్వేషన్ల పోరాట సమితి ముప్పై ఒక్క సంవత్సరాల విజయయాత్రను ఘనంగా జరుపుకుంటోంది. ఈ సందర్భంగా ఎమ్ఆర్‌పిఎస్ వ్యవస్థాపకుడు మంద కృష్ణ మాదిగ పిలుపు మేరకు, ఎస్సి వర్గీకరణ, ఆరోగ్యశ్రీ వంటి కీలక విజయాలను పురస్కరించుకుని, గ్రామ గ్రామాన జెండా ఆవిష్కరణ, విజయోత్స వాలు నిర్వహిస్తున్నట్లు ఎమ్ఆర్‌పిఎస్ నారాయణఖేడ్ నియోజకవర్గ కన్వీనర్ అలిగే జీవన్ వెల్లడించారు. సాధించిన విజయాలు – ప్రజల గర్వకారణం:గ "ఎస్సి వర్గీకరణకు న్యాయపోరాటం, ఆరోగ్యశ్రీ ద్వారా బహుజనులకు వైద్య హక్కుల సాధన... ఇవన్నీ ఎమ్ఆర్‌పిఎస్ బలమైన నాయకత్వానికి, మాదిగ సామాజిక ఉద్యమానికి ఫలితాలు," అని జీవన్ కుమార్ పేర్కొన్నారు. కార్యక్రమ విశేషాలు:ప్రతి గ్రామంలో MRPS జెండా ఆవిష్కరణ విజయోత్సవ ర్యాలీలు, చైతన్య నినాదాలుయువత, మహిళలు, బహుజన సంఘాల ఉత్సాహభరిత పాల్గొనడం. ఎమ్ఆర్‌పిఎస్ విజయాలపై ప్రజలకు అవగాహన కలిగించే ప్రబోధ కార్యక్రమాలుబహుజనుల గళంగా ఎమ్ఆర్‌పిఎస్‌జీవన్ కుమార్ మాట్లాడుతూ ఎమ్ఆర్‌పిఎస్ ఉద్యమం గడిచిన ముప్పై ఏళ్లుగా బహుజనుల గళంగా మారింది. మాదిగ సామాజిక శ్రేణుల ఆకాంక్షలకు ప్రతినిధిగా నిలిచి, ఎన్నో విజయాలు సాధించింది. ఇప్పుడు ఈ జెండా ఆవిష్కరణ కార్యక్రమాలు ఆ గర్వాన్నీ, ఆ చరిత్రనూ ప్రజలకు గుర్తుచేస్తున్నాయి. **ప్రజలకు పిలుపు:** ప్రతి ఇంటి ముందు ఎమ్ఆర్‌పిఎస్ జెండా ఎగురాలి. ఇది జెండా కాదు – ఇది మన గౌరవానికి, అస్తిత్వానికి, సాధించిన విజయాలకు గుర్తింపు. ఇప్పుడు ఒక్కటైనపుడు, భవిష్యత్ మరిన్ని విజయం మనదే అని ఆయన అన్నారు. **చైతన్య యాత్ర కొనసాగుతుంది** ఈ జెండా ఆవిష్కరణ కార్యక్రమాలు జూన్ నెల అంతా కొనసాగుతాయి. అనంతరం బహుజన చైతన్య సభలు, విద్యార్థుల కోసం స్పెషల్ చైతన్య శిబిరాలు, మహిళా సంఘాల భాగస్వామ్యంతో జనజాగరణ ర్యాలీలను నిర్వహించేందుకు సన్నాహాలు జరుగుతున్నాయని నిర్వాహకులు తెలిపారు

# ప్రభుత్వ భూమిలో అక్రమ నిర్మాణాలు పట్టించుకోని అధికారులు

● సర్వే నంబర్ 374 లో అక్రమ నిర్మాణాలు

● నిమ్మకు నీరెత్తనట్లుగా ఉన్న ప్రభుత్వ అధికారులు

**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి, జూన్ 8 (పిసిడబ్ల్యూ న్యూస్):** ప్రభుత్వ భూమి లో అక్రమ నిర్మాణాల పై చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ కి ఫిర్యాదు. సంగారెడ్డి పట్టణం లోని సర్వే నెంబర్ 374 లోని ప్రభుత్వ భూమిలో ఐదు గురు ప్రైవేట్ వ్యక్తులు అధికారులకు తప్పుడు సమాచారం ఇచ్చి ఇండ్లు లేకున్నా ఇండ్లు ఉన్నట్టు మున్సిపల్ కార్యాలయం నుండి ఇంటి నెంబర్ లు పొంది జి. ఓ 59 కింద క్రమబద్ధికరణ కోసం దరఖాస్తులు చేసిన ఆక్రమణదారులు .మున్సిపల్ అధికారులకు సంగారెడ్డి సర్వే నెంబర్ భూమి 374 ని కల్వకుంట సర్వే నెంబర్ లో ఇండ్లు ఉన్నట్టు తప్పుడు సమాచారము ఇచ్చి అనుమతులు పొంది అక్రమ నిర్మాణాలు చేస్తున్నారని .అట్టి అక్రమ నిర్మాణలపై గతం లో తహసీల్దార్ సంగారెడ్డి మున్సిపల్ కమిషనర్ కి లేఖ రాసిన కూడా పట్టించుకోని అధికారులు,కోర్టు పేరుతో రాజకీయ నాయకుల పేర్లు చెప్పి మున్సిపల్, రెవిన్యూ అధికారులను ప్రలోభాలకు గురి చేసి నిర్మాణాలు చేస్తున్నారని. అట్టి అక్రమ నిర్మాణాల పై, భూ అక్రమణ చట్టం, మున్సిపాల్టీల చట్టం 2019, భూ భారతి చట్టం ప్రకారం చర్యలు తీసుకోని బాధ్యులైనఆక్రమణదారులపై, వారికి సహకరించిన మున్సిపల్, రెవిన్యూ అధికారుల పై శాఖ పరమైన చర్యలు తీసుకోవాలని సామాజిక కార్యకర్తలు ఎం. శ్రీధర్ డి. త్రివిక్రమ్ రావు, కాసిని వాసు ఆధ్వర్యంలో సంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి లో అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ బి. చంద్ర శేఖర్ కి వినతి పత్రం ఇచ్చారు.





# కొరిపల్లి శ్రీనివాస్‌కి జన్మదిన శుభాకాంక్షలు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

**ఖమ్మం,జూన్ 9 (పిసిడబ్ల్యూ ప్రతినిధి):** డాక్టర్ కొరిపల్లి శ్రీనివాస్ మాదిగ ఆయన పుట్టినరోజు సందర్భంగా మంగళవారం రెవిన్యూ శాఖ మంత్రి శ్రీనివాసరెడ్డి నివాసం వద్ద మర్యాదపూర్వకంగా కలిసిన కోరిపల్లి కి మంత్రి బొక్కే ఇచ్చి శాలువాతో సత్కరించి పుట్టినరోజు శుభాకాంక్షలు చెప్పారు. ఆయురారోగ్యాలతో నూరేళ్ల జీవించాలని ఆశీర్వదించారు జీవితంలో ఉన్నత పదవులు అధిరోహించి ఉన్నత స్థానాన్నికి చేరుకోవాలని మంత్రి ఆకాంక్షించారు. మంత్రి ఆశీస్సులు ఎప్పుడూ తన పై ఉండాలని శ్రీనివాస్ కోరారు అందుకు మంత్రి నవ్వుతూ భుజం తట్టారు అనంతరం తంబూరు దయాకర్ రెడ్డి శ్రీనివాస్ తో కేక్ కట్ చేయించి జన్మదిన శు భాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ ఉప కులాల జేఏసీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు గౌరవరపు డేవిడ్ రాజు తెలంగాణ మాదిగ హక్కుల రాష్ట్ర ఉపాధ్యక్షులు బడిశాల వెంకన్న దండోరా జిల్లా ప్రచార కార్యదర్శి కనకపుడి వీరస్వామి బుడగ జంగాల జిల్లా అధ్యక్షుడు జంగం ఆలేటి చినగంగు డక్కల సంఘం జిల్లా అధ్యక్షుడు అంతోని సురేష్ నాయకులు జంగం నగేష్ కొండపల్లి మధు వెంకన్న చెరుకుపల్లి భద్రయ్య గంగు చిన్న నరసయ్య ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి వీరస్వామి కోటేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

# సీనియర్ వైద్యులు డా వి.భూంరెడ్డి కన్నుమూత...

**కరీంనగర్ టౌన్, జూన్ 9(పిసిడబ్ల్యూ న్యూస్) :** కరింనగరంలో సీనియర్ వైద్యులు డా వి.భూంరెడ్డి (92) అనారోగ్యం కారణంగా నేడు అనగా 09/06/2025 సాయంత్రం 4.30 ని లకు మరణించడం జరిగింది. వైద్యవిద్యార్థిగా పలు గోల్డ్ మెడల్స్ అందుకున్న భూంరెడ్డి అంతర్జాతీయంగా ఎంతో గుర్తింపు పొంది ఇతర దేశాల నుండి ఎన్నో అవకాశాలొచ్చినా.... మాతృభూమిపై ఉన్న మమకారంతో... ముఖ్యంగా పేదలకు మెరుగ్కైన వ్కైద్యసేవలందించాలనే దృఢమైన సంకల్పంతో... కరింనగర్ ను కేంద్రంగా చేసుకొని తన తొలినాళ్ళలో మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రజలకు తన సేవలనందించినారు. వీరు మన భారత మొదటి ప్రధాని పండిట్ జవహర్ లాల్ నెహ్రూ కి సర్జరీ చేసిన ఘనత కలిగిన వారు. వీరి దివ్యాత్మకు శాంతి కలగాలని భగవంతున్ని ప్రార్థిస్తూ.... వీరి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపాన్ని తెలియజేస్తున్నామని సన్నిహితులు, వైద్య సిబ్బంది తెలిపారు.



# ప్రపంచానికి పెత్తనం చేస్తున్న అమెరికా సామ్రాజ్యవాదం నశించాలి

- అమెరికన్ సామ్రాజ్యానికి తలొగ్గిన మోదీ
- క్యూబాపై అమెరికా సామ్రాజ్యవాద ఆంక్షలు ఎత్తివేయాలి
- క్యూబాకు ప్రపంచ ప్రజలు అండగా నిలవాలి
- సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు చుక్క రాములు
- సంగారెడ్డి జిల్లాలో క్యూబాకు సంఘీభావంగా సేకరించిన విరాళాలు అందజేత



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి, జూన్ 8 (పిసిడబ్ల్యూ న్యూస్):** ప్రపంచంపై పెత్తనం చేస్తున్న అమెరికా సామ్రాజ్యవాదం నశించాలని, అమెరికా సామ్రాజ్యవాదానికి దేశ ప్రదానీ మోడీ తలొగ్గారనీ సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు చుక్క రాములు అన్నారు. ఈరోజు సంగారెడ్డిలో జరిగిన సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సమావేశంలో క్యూబా కు జిల్లాలో సంఘీభావంగా సేకరించిన విరాళాలను సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు చుక్క రాములు గారికి అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా చుక్క రాములు మాట్లాడుతూ క్యూబాపై అమెరికా ఆంక్షలు ఎత్తివేయాలని డిమాండ్ చేసారు. అమెరికా సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా పోరాడుతున్న క్యూబా ప్రజలకు జేజేలన్నారు. అమెరికన్ సామ్రాజ్యవాదం నశించాలనీ పోరాడుతున్న క్యూబా ప్రజలకు ప్రపంచ ప్రజలు అండగా నిలవాలనీ కోరారు. 1968లో ఫైడల్ కాస్ట్రో, చేగువేరా నేతృత్వంలో లాటిన్ అమెరికాలోని క్యూబాలో కార్మిక రాజ్యం ఏర్పడిందన్నారు. అమెరికా సామ్రాజ్యవాదానికి పక్కలో బల్లెంలాగా నాటి నుండి నేటి వరకూ పోరాడుతున్న దేశం క్యూబా అని అన్నారు. 1960వ దశకంలో అప్పటి అమెరికా అధ్యక్షుడు జాన్ కెనడీ తమకు 90 కిలోమీటర్ల దూరంలోనే ఉన్న క్యూబాను సైన్యంతో చుట్టుముడతానని హెచ్చరించారని, దీనిపై క్యూబా అధ్యక్షుడు ఫైడల్ కాస్ట్రో స్పందిస్తూఅమెరికా కూడా తమకు 90 కిలోమీటర్ల దూరంలోనే ఉంది జాగ్రత్త అంటూ దీటుగా హెచ్చరించారని గుర్తుచేశారు. క్యూబా ప్రజల సోషలిస్టు అంకితభావం ఎంతో ఉన్నతమైనదన్నారు. ఆహార పదార్థాలు, మందులు, నిత్యావసర సరుకులు క్యూబాకు ఎవ్వరూ ఎగుమతి చేయకుండా ప్రపంచ దేశాలపై అమెరికా ఒత్తిడి చేస్తోందని విమర్శించారు. ఆంక్షల ఎత్తివేతకు ఐక్యరాజ్య సమితిలో ఓటింగ్ జరిగినప్పుడల్లా అమెరికాకు వ్యతిరేకంగా ఓటింగ్ జరుగుతోందని, కానీ అమెరికా ఆంక్షలు ఎత్తివేయడం లేదని అన్నారు. పాలస్తీనా ప్రజలను ఇజ్రాయిల్ సాయంతో పొట్టనపెట్టుకుంటోందన్నారు. మరోవైపు రష్యా చుట్టూ నాటో సైన్యాన్ని మోహరిస్తోందన్నారు. కామ్రేడ్ లెనిన్ చెప్పినట్లు సామ్రాజ్యవాదం ఉన్నంత కాలం ప్రపంచంలో శాంతి ఉండదన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాజయ్య, మాణిక్, సాయిలు, రాంచందర్, నర్సింలు, జిల్లా కమిటీ సభ్యులు కృష్ణ తది తరులు పాల్గొన్నారు.

# ఎమ్.ఆర్.పీ.ఎస్.తెలంగాణ రాష్ట్ర అధికార ప్రతినిధి బుర్రి సతీష్ మాదిగకు ఘన స్వాగతం

### కేటిదొడ్డి మండల,ఇన్చార్జి గువ్వలదిన్నె జంబయ్య



**కేటిదొడ్డి/గద్వాల జూన్ 8 (పిసిడబ్ల్యూ న్యూస్):** జోగులాంబ గద్వాల జిల్లా గద్వాల్ నియోజకవర్గం,కేటిదొడ్డి మండలం, ఉమిత్యల, సోంపురం గ్రామాల,లో కమిటీల ఎన్నిక సమావేశం,కి ఘన స్వాగతం పలుకుతున్న నా జాతి ప్రజలు విద్యార్థులు యువకులు మహిళలు కేటిదొడ్డి మండల ఇన్చార్జి గువ్వలదిన్నె జంబయ్య, ఉమిత్యాల తిమ్మప్ప ఆధ్వర్యంలో ముఖ్య అతిథి,బుర్రి సతీష్ మాదిగ ఎమ్.ఆర్.పీ.ఎస్.తెలంగాణ రాష్ట్ర అధికార ప్రతినిధి జోగులాంబ గద్వాల జిల్లా ఇన్చార్జ్,ఈ సమావేశాన్ని సమన్వయం చేసిన ఎమ్.ఆర్.పీ.ఎస్.జోగులాంబ గద్వాల జిల్లా కన్వీనర్ పోగుల రాజేష్ మాదిగ,ఎమ్.ఆర్.పీ.ఎస్ ఎమ్.ఎస్.ఎఫ్.జోగులాంబ గద్వాల జిల్లా కో,ఇన్చార్జి మీసాల గణేష్ మాదిగ సమావేశం ముఖ్య అతిథి బుర్రి సతీష్ మాదిగ మాట్లాడుతూ సామాజిక ఆర్థిక,రాజకీయ అసమానతలను నిర్మూలించి సమానత్వాన్ని సాధించడమే ఎమ్మార్పీఎస్ ఆశయం,అని అన్నారు. సమాజ మద్దతుతో సుదీర్ఘ కాలం పాటు ఉద్యమం నడిపి విజయం సాధించాం.ఇగ సమాజంలోని అన్ని వర్గాల ప్రజల శ్రేయస్సు కోసం నిబద్ధతతో నిలబడదాం.భారతదేశంలో అంబేద్కర్ ఉన్నప్పటి నుండి ఇంకా మిగిలి ఉన్న సమస్యలపై దేశవ్యాప్త ఉద్యమాన్ని నిర్మిస్తాం.ఎమ్.ఆర్.పీ ఎస్.జులై నెల 07వ తేదీన 31వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను గ్రామ గ్రామాన ఘనంగా నిర్వహించాలి,అని పేర్కొన్నారు. సామాజిక ఆర్థిక రాజకీయ అసమానతలు లేని నూతన,సమాజ నిర్మాణం,కాంక్షిస్తూ ఎమ్మార్పీఎస్ ఉద్యమం తన ప్రయాణాన్ని కొనసాగిస్తుందని,మహాజన నేత పద్మశ్రీ మందకృష్ణ మాదిగ,సారధ్యంలో దేశవ్యాప్తంగా పాలకులు పట్టించుకొని సమస్యలను గుర్తించి అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసం,ఎమ్.ఆర్.పీ ఎస్.ఉద్యమిస్తుందని ఎమ్మార్పీఎస్ తెలంగాణ రాష్ట్ర అధికార ప్రతినిధి బుర్రి సతీష్ మాదిగ తమదైన శైలిలో స్పష్టం చేయడం జరిగింది.మాదిగ సమాజానికి దక్కవలిసిన రిజర్వేషన్ హక్కుల కోసం పోరాడుతూనే మరోవైపు నిరాదరణకు గురైన వర్గాలైన వికలాంగులు,వృద్దులు, వితంతువుల కోసం పోరాడి వారికి పెన్షన్లు సాధించడం జరిగింది.గుండె జబ్బుల చిన్నారులకు ఉచిత ఆపరేషన్లు ఆరోగ్యశ్రీ పథకం,ఎస్సీ ఎస్టీ ఉద్యోగుల ప్రమోషన్లలో రిజర్వేషన్లు,తెలంగాణ అమరుల కుటుంబాలకు ఉద్యోగాలు మహిళ భద్రత కోసం,ఫాస్ట్ ట్రాక్ కోర్టులు, తెల్లరేషన్ కార్డు,ప్రజలకు 6,కిలోల బియ్యం పెంపు మొదలగు ఫలితాలను ఎమ్మార్పీఎస్ సాధించిందని అన్నారు. ఈ ఫలాలు కేవలం మాదిగల కోసం చేసినవి కావని,అన్ని వర్గాల సంక్షేమం సామాజిక బాధ్యతతో చేసిన ఉద్యమలని అని అన్నారు.కాబట్టి సమాజ హితమే ధ్యేయంగా ఎమ్మార్పీఎస్ పోరాడుతుందని అన్ని వర్గాల ప్రజలు గుర్తించాలని అన్నారు.సమాజ మద్దతుతో సుదీర్ఘ కాలం పాటు ఉద్యమం నడిపి విజయం సాధించాం.ఇక సమాజంలోని అన్ని వర్గాల ప్రజల శ్రేయస్సు కోసం నిబద్ధతతో నిలబడతామని,స్వాతంత్రం వచ్చి 67 ఏళ్లు గడుస్తున్నా,ప్రజల సమస్యలు, పేదల బాధలు,ఎక్కడ అక్కడనే మిగిలిపోయి ఉన్నాయని, అందుకే అంబేద్కర్,ఉన్నప్పటి నుండి మిగిలిన సమస్యలపై ఉద్యమాన్ని ఉధృతం చేస్తాం.ప్రజలందరినీ ఏకం చేసి ఉద్యమిస్తామని అన్నారు.కనుక వర్గీకరణ సాధించిన నేపథ్యంలో సమాజానికి కృతజ్ఞతగా భవిష్యత్ ఉద్యమ కార్యాచరణతో ముందుకు సాగుతామని,మాదిగల కోసం ముప్పై ఏళ్లుగా జరిగిన రాజీలేని పోరాటం విజయవంతమై తెలంగాణ,లో ఆంధ్రప్రదేశ్,లో ఎస్సీ వర్గీకరణ అమలు జరుగుతుందని అన్నారు. ఈ విజయానికి కారణం ఎమ్మార్పీఎస్ ఉద్యమానికి అన్ని వర్గాల ప్రజలు అందించిన సహకారమే అని అన్నారు. దేశంలో ఎన్నో,కుల ఉద్యమాలు పుట్టినప్పటికీ,లక్ష్యం సాధించే వరకు ఏ ఉద్యమం నిలబడ లేకపోయాయి కాని ఎమ్మార్పీఎస్ మాత్రమే సజీవంగా నిలబడి లక్ష్యం చేరిందని దానికి సమాజం ఇచ్చిన సహకారమే ప్రధాన కారణమని అన్నారు. ఈనేపథ్యంలో ఎమ్మార్పీఎస్ 31 ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలని నాయకులకు కార్యకర్తలకు పిలుపునిచ్చారు. అనంతరం కమిటీ ఎన్నిక చేయడం జరిగింది. కేటీదొడ్డి మండలం ఉమిత్యాల గ్రామం, ఎమ్.ఆర్.పీ.ఎస్.గ్రామ కమిటీ. అధ్యక్షులు,దేవరాజు మాదిగ,అధికార ప్రతినిధి,గోవిందు మాదిగ,ఉపాధ్యక్షులు పాండు మాదిగ,కుర్మన్న మాదిగ,ప్రధాన కార్యదర్శి కృష్ణ మాదిగ,గురు మాదిగ, కార్యదర్శి,రాజేష్ మాదిగ,జై చంద్ర మాదిగ,కార్యవర్గ సభ్యులు సురేష్ మాదిగ,ప్రకాష్ మాదిగ,కార్తీక్ మాదిగ,సురేష్ మాదిగ,అంజి మాదిగ,సింహాద్రి మాదిగ,అంజి మాదిగ సొంపురం ఎం.ఆర్.పి.ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షులు దేవదాస్ ఉపాధ్యక్షులు జాంబన్న,భీమయ్య అధికార ప్రతినిధి నర్సింలు,ప్రధాన కార్యదర్శి భీమయ్య,ప్రచార కార్యదర్శి ఆంజనేయ,మహదేవ్ కార్యదర్శులు చిన్నతిమ్మప్ప,తిమ్మప్ప, అధ్యక్షులు హన్మంతు కమిటీ సభ్యులు చెంచలయ్య, మారెప్ప,తిమ్మయ్య,బదేశాబ్.సామాజిక దండోరా ఉద్యమ నమస్సులతో,మీ పోగుల రాజేష్ మాదిగ,ఎమ్.ఆర్.పీ.ఎస్ జోగులాంబ గద్వాల జిల్లా కన్వీనర్.

# ప్రైవేటీకరణను ఉపసంహరించుకోవాలి

- ఏఐసీటీయూ రాష్ట్ర అధ్యక్షుడు పానుగంటి నర్సయ్య
- రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మరిపెల్లి మొగిలి డిమాండ్



**నెక్కొండ జూన్ 8 (పిసిడబ్ల్యూ న్యూస్):** భారతదేశంలో ప్రభుత్వ రంగ సంస్థలను నిర్వీర్యం చేసే ప్రైవేటీకరణను ఉపసంహరించు కోవాలని, ఏఐసిటియు రాష్ట్ర అధ్యక్షుడు పానుగంటి నర్సయ్య, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మరిపెల్లి మొగిలి డిమాండ్ చేశారు. నెక్కొండలో ఈదునూరి కవిత,అధ్యక్షతన ఎంసీపీఐ మండల కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో నెక్కొండకు చెందిన ఈదునూరి ప్రవళిక, బిర్రు యాకలక్ష్మి, ఈదునూరి శాంతమ్మ, దర్శనపు లక్ష్మి, కుక్కల రజితతో పాటు 20 మంది మంగళవారం ఎంసీపీఐ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో పానుగంటి నర్సయ్య మాట్లాడుతూ రాజ్యాంగము కల్పించిన పౌరుల హక్కులను హరించుట, వ్యతిరేకించడం మానుకోవాలని డిమాండ్ చేశారు. వ్యవసాయరంగాన్ని కార్పొరేటీకరణ గావించి ఆర్థిక, రాజకీయ లబ్ధి పొందుటకు పెట్టుబడిదారులకు, సామ్రాజ్యవాదులకు అప్పగించుటకు, చేసే ప్రయత్నాలు మానుకోవాలని అన్నారు. వ్యవసాయ ఉత్పత్తులకు కనీస మద్దతు ధరలు ప్రకటించి చట్టాలు చేసి రైతాంగాన్ని ఆదుకోవాలని కోరారు. రైతులు మరియు వ్యవసాయ కార్మికులకు ఇచ్చిన అప్పులను వెంటనే మాఫీ చేయాలని అన్నారు. గతములో సాధించుకున్న కార్మికుల చట్టాలను రద్దు చేయడము, ఉపసంహరించుకోవాలని కోరారు. సామాజిక భద్రత క్రింద వ్యవసాయ కార్మికులకు, రైతులకు 60 ఏళ్ళు వయసు పైబడినవారికి నెలకు రూ. 10,000/-లు పెన్షన్లు మంజూరు చేయాలని కోరారు. రైతులు మరియు వ్యవసాయ కార్మికుల పిల్లలకు కేజీ టు పీజీ వరకు ప్రభుత్వాలు ఉచితవిద్య, ఆరోగ్య సేవలు అందించాలని అన్నారు. ఉపాధి హామీ పథకము పని 200 రోజులు పొడిగించి గంటకు 80/- ఎనభై రూపాయలు వేతనము చెల్లించాలని, నిరుద్యోగ యువతీ, యువకులకు ఉపాధి కల్పించాలని, లేనట్లయితే నెలకు రూ. 5,000/-లు అయిదు వేల రూపాయలు నిరుద్యోగ భృతి ఐనా చెల్లించాలని అన్నారు. దేశవ్యాప్తంగా కార్మికులందరికి నెల ఒక్కంటికి రూ. 26,000/- లు ఇరవై ఆరు వేల రూపాయలు చెల్లించాలని కోరారు. న్నికల్లో ప్రతి సంస్థలలో మహిళలకు 50% యాభై శాతము రిజర్వేషన్ తెచ్చే విధంగా చట్ట సవరణ చేయాలని అన్నారు. పర్యావరణ సంక్షోభము నుండి మురికి కాలువ నీటిని పరిశ్రమల నుండి వెలువడే వ్యర్థ పదార్థాలు, కాలుష్యానికి కారణమయ్యే బ్రిక్స్ దేశాల పరిశ్రమలను నిలువరించాలని కోరారు. త్రిపుర, మణిపూర్, నాగాల్యాంగ్ మరియు ఈశాన్య ప్రాంతాల గిరిజనుల భూముల నుండి వలసవాదులను వెళ్ళగొట్టి వారికి రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. మైనారిటి భాష, కమ్యూనిటి సంస్కృతి, మతాన్ని వ్యతిరేకించే నూతన విద్యా విధానాన్ని వెంటనే అమలు చేయకుండా, నిలుపుదల చేయాలని కోరారు. దక్షిణాది రాష్ట్రాల పార్లమెంటరీ అసెంబ్లీ స్థానాలను, డీ లిమిటేషన్ పేరుతో తగ్గించే విధానాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఎంపీపీఐ మండల ఉల్లి ప్రతాప్, బానోతు లాలు, బానోత్ చంద్రు తదితరులు పాల్గొన్నారు.



## రాష్ట్ర మంత్రి వాకిటి శ్రీహరి ముదిరాజ్‌కి శుభాకాంక్షలు తెలియజేసిన ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి

**వనపర్తి :జూన్ 8 (పిసిడబ్ల్యూ న్యూస్):** రాష్ట్ర క్యాబినెట్ విస్తరణలో భాగంగా నూతనంగా మంత్రి పదవి పొందిన వాకిటి శ్రీహరి ముదిరాజ్ ని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి సోమవారం హైదరాబాదులోని తన నివాసంలో కలిసి పుష్పగుచ్ఛం, శాలువాతో సత్కరించి అభినందనలు తెలియజేశారు.కాంగ్రెస్ పార్టీలో పార్టీ కోసం పనిచేసే వారికి తప్పకగుర్తింపు ఉంటుందని ఆయన అన్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి నిబద్ధతతో పనిచేసిన మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి ముదిరాజ్ మంత్రి పదవి ఇస్తామని ప్రకటించి ఇచ్చిన మాట ప్రకారం మంత్రి పదవి ఇచ్చి తన నిబద్ధతను నిరూపించుకున్నారని ఆయన అన్నారు.

## జయశంకర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత కంటి ఆపరేషన్లు



**కాటారం,జూన్ 8 (పిసిడబ్ల్యూ న్యూస్):** ప్రొఫెసర్ జయశంకర్ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో ఉచితంగా కంటి ఆపరేషన్లు చేయించుటకై, కంటి పొరల సమస్యలతో బాధపడే వృద్ధులు ఆపరేషన్ కొరకై వెళ్ళుటకు ప్రత్యేక బస్సును ఏర్పాటు చేశారు. ఇట్టి బస్సు భూపాలపల్లి నుండి కాటారం మీదుగా కరీంనగర్ లోని చల్మెడ ఆనందరావు హాస్పటల్ వరకు వెళ్లి అక్కడి కంటి వైద్యునితోని కంటి పరీక్షలు చేయించి వారికి తగు మందులు , కంటి అద్దాలు ఇప్పించిఇప్పించిచేసిడాక్టర్ తోని వారి కంటిని పరీక్షించి వారిని కరీంనగర్ లోని చెల్మెడ ఆనందరావు ఆస్పత్రికి తీసుకువెళ్లి వారికి ఉచితంగా కంటి ఆపరేషన్ చేయించి కంటి అద్దాలు ఉచితంగా ఇప్పించడం జరుగుతుందని, పేషెంట్ కు మరియు పేషెంట్ తో వచ్చే వారికి ఉచితంగా భోజన వసతి ఉంటుందని తెలిపారు. ఇవే కాకుండా పండ్లు, పాలు, బ్రెడ్ కూడా ఉచితంగా సరఫరా చేయబడునని వారు తెలియజేశారు. ఇట్టి కంటి ఆపరేషన్ కొరకై వెళ్లేవారు తేదీ 12-6-2025 గురువారం రోజున బస్సు భూపాలపల్లి నుండి కాటారం మీదుగా వెళుతుందని తెలిపారు. ఇంకా ఏమైనా వివరాలు తెలుసుకోవలసిన వారు ఈ ఫోన్ నెంబర్ ని 9440903023 సంప్రదించగలరని తెలియజేశారు.

## ఉచిత మెగా వైద్య చికిత్స కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న జిల్లేల ఆదిత్య రెడ్డి



**వనపర్తి:జూన్ 8 (పిసిడబ్ల్యూ న్యూస్):** జిల్లా కేంద్రంలో 28వ వార్డు వాణి డిగ్రీ కళాశాలలో వెంగళరావు కాలనీ లో కోట్ల శిరీష రవి ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత మెగా వైద్య చికిత్స శిబిరం కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఏఐపిసి నేషనల్ కోఆర్డినేటర్ వనపర్తి నియోజకవర్గం కాంగ్రెస్ యువ నాయకుడు డాక్టర్ జిల్లేల ఆదిత్య రెడ్డిని సన్మానించడం జరిగింది.వనపర్తి జిల్లా సోషల్ మీడియా దేవన్న యాదవ్ అబ్దుల్లా అసెంబ్లీ కోఆర్డినేటర్ వినోద్ కుమార్ ధ్యార పోగు నాగార్జున చరణ్ తదితరులు పాల్గొన్నారు.

# స్కూళ్లు తెరిచే వేళ...నిర్లక్ష్యం వీడాలి!

మరో రెండు రోజుల్లో పాఠశాలలు తెరవబోతున్నారు. ఎక్కడి సమస్యలు అక్కడే అన్నట్లుగా పరిస్థితి ఉంది. ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు మాత్రం ఎప్పటి లాగేనే ఇప్పటికే ఫిజులు వసేలు చేసేసుకున్నాయి. లక్షల్లో ఫీజలలో విద్యా వ్యాపారాన్ని కొనసాగిస్తున్నాయి. తల్లిదండ్రులు ఆందోలనలు గాలిలో కలిసి పోయాయి. ఉభయ తెలుగు రాష్ట్రాల్లో పాలకుల ప్రైవేట్ ఫీజుల దోపిడీని కట్టడి చేయడంలో పూర్తిగా విఫలం అయ్యాయి. విద్యారంగంలో విప్లవం అంటూ ప్రకటనలు గుప్పిస్తున్నా.. ఆచరణలో మార్పులు మాత్రం కానరావడం లేదు. ఎందుకనో పాలకులు ఎవరు అధికారంలో ఉన్నా విద్యారంగంపై నిర్లక్ష్యం వహిస్తున్నారు. ఫీజుల దోపిడీపై గళమెత్తుతున్నా పట్టించుకోవడం లేదు. ఫీజుల నియంత్రణపై కఠిన చర్యలు తీసుకోవడం లేదు. కార్పోరేట్ స్కూళ్ల పేరుతో చేస్తున్న దోపిడీ అంతాఇంతా కాదు. బిఆర్ఎస్ హయాంలో తెలంగాణలో కెజి టూ పిజి విద్యకు ప్రణాళిక ప్రకటించినా ఎందుకనో అది పట్టాలకెక్కలేదు. ఎపిలో జగనన్న విద్యా కానుక తప్ప స్కూళ్ల బలోపేతం జరగలేదు. ప్రభుత్వాలు మారి రేవంత్ రెడ్డి, చంద్రబాబులు అధికారంలోకి వచ్చి ఏడాది దాటినా ఎక్కడి గొంగళి అక్కడే అన్నచందంగా ఉంది. ఎపిలో టెన్త్ మూల్యాంకనంలో అనేక అవకతవకలు బయటపడ్డాయి. దీనిని బయటకు పెద్దగా పొక్కకుండా మేనేజ్ చేశారు. ఇలా విద్ఆయరంగంలో అవతకవలు మొదలు, ఫీజుల మోత, సౌకర్యాల విషయంలో ప్రభుత్వాలు పెద్దగా దృష్టి సారించడం లేదు. ఇకపోతే పరీక్షల్లో ప్రైవేట్ స్కూళ్లు, కాలేజీల్లో చదివిన వారు మత్రమే టాపర్స్‌గా నిలుస్తున్నారు. ఇలా ఎందుకు జరుగుతుందో గమనించాలి. దీనివెనక ఏదైనా గూడుపుఠాణి ఉందా అన్నది బయటపెట్టాలి. కార్పోరేట్ స్కూళ్ల ఫీజుల దోపిడీపై హైదరాబాద్‌లో ఏటా తల్లిదండ్రులు ఆందోళన చేసిన ఫలితం కానరాలేదు. ఏటా ఇది జరుగుతూనే ఉంది. అయినా ఫీజుల దోపిడీ పెరగుతోందే తప్ప ఆగడం లేదు. లెక్కాపత్రం లేకుండా వసూలు చేస్తున్న మొత్తాలతో మధ్యతరగతి ప్రజలు కుదేలవు



తున్నారు. నిజానికి తెలంగాణలో కులమతాలకు అతీతంగా విద్యను అందిస్తానని ఆనటి సిఎం కెసిఆర్ పలుమార్లు ప్రకటించారు. సామాన్యుడి నుంచి, రాజకీయనాయకుల, అధికారుల పిల్లలంతా ఒకే విద్యా విధానంలో చదవాలన్న ఆకాంక్షను ప్రకటించారు. కులరహిత హాస్టళ్లు ఉండకూడదని కూడా చెప్పారు. ఇలా కబుర్లు చెప్పి,ప్రజలను నమమించి బురిడీ కొట్టించారు. నిజానికి కామన్ ఎడ్యుకేషన్ అన్నది సమాజాంలో అంతరాలను తొలగిస్తుంది. అది ఎల్‌కెజి నుంచే పిల్లల్లో భేదభావాలు లేకుండా చేస్తుంది. ఇప్పుడున్న స్కూళ్లను చూస్తుంటే ఆర్థికస్థాయిని బట్టి నడుపుతున్నారు. స్కూళ్లను ఇంటిగ్రేడ్ చేస్తామని, కులరహిత హాస్టళ్లు తొలగిస్తామని చెప్పినా..కార్యరూపం దాల్చడం లేదు. కొత్తగా గురుకులాలు, ఉర్దూమీడియం స్కూళ్లు ప్రారంభించడం, కులాలా వారీగా అనేక హాస్టళ్లను కొత్తగా చేప్టటడం వల్ల విద్యారంతంలో సంస్కరణలు అటకెక్కించారనే భావించాలి. ఎపిలో సర్కార్ స్కూళ్లను బాగుచేస్‌ఆమని, విద్యాదీవెనతతో కిట్లు ఇస్తున్నామని చెప్పారు. ఇకపోతే హైదరాబాద్, తదితర పట్టణాల్లో కార్పోరేట్ స్కూల్ కల్చర్ వచ్చాక క్రీడలను పూర్తిగా విస్మరించారు. కేవలం ఇరుకుగదుల్లో పిల్లలను బందీలను చేశారు. పుస్తకాలను బట్టీ పట్టించడం తప్ప మరోటి వారికి తెలియకుండా చేస్తున్నారు. క్రీడా పోటీలలో పాల్గొన్న విద్యార్థులు ఏక కాలంలో చదువులపై, ఆటలపై దృష్టి సారించలేరు. అటువంటి విద్యార్థులకు ఉన్నత చదువులలో రిజర్వేషన్ సౌకర్యం ఉండాలి. ఉద్యోగాలలో రిజర్వేషన్ల వల్ల క్రీడాకారులకు భవిష్యత్ ఉపాధికి హామీ ఉంటే క్రీడల్లో తమ పిల్లల్ని ప్రోత్సహించే తల్లిదండ్రుల సంఖ్య క్రమంగా పెరగడానికి అవకాశాలు ఉంటాయి. క్రీడలకు సరైన ప్రోత్సహకాలులేక ఎంతోమంది భావిక్రీడాకారులు మట్టిలో మాణిక్యాల వలే మిగిలిపోయారు. జాతీయ అంతర్జాతీయ స్థాయిలో రాణించిన క్రీడాకారులు కూడా దినసరి కూలీలాగా చిన్న చిన్న ఉద్యోగాలు చేసుకుంటూ కాలం వెళ్ళదీస్తున్న ఘటనలు చూస్తూనే ఉన్నాం. అందుకే అన్ని రంగాల్లో విద్యార్థులు విజయాలు సాధించేలా మన విద్యారంగాన్ని తీర్చిదిద్దుకోవాలి. విద్యారంగానికి ప్రభుత్వం కూడా అధిక బడ్జెట్ కేటాయింపులు చేసి వివిధ రంగాల్లో రాణించేలా ప్రోత్సహించాలి. పేదపిల్లలకు కార్పోరేట్ విద్యాసంస్థలను తలదన్నే విధంగా చదువు, సౌలభ్యాలు, మౌలిక వసతులు కల్పించాలి. దాని వల్లనే కార్పోరేట్ విద్యాసంస్థల పెత్తనాన్ని అడ్డుకోవచ్చు. అందుకు అనుగుణంగా పాఠ్యాంశాలను, కరికులమ్‌ను మార్చాలి. పాఠశాల స్థాయి నుంచి నాణ్యమైన విద్యను అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేయడం ద్వారా భవిష్యత్తులో సామాజిక మార్పునకు దోహద పడుతుందని రుజువు చేయాలి. అలాగే తమ ప్రతిభ ద్వారా దేశానికి, రాష్ట్రాలకి కీర్తి ప్రతిష్టలు తెచ్చి పెట్టే క్రీడాకారులను గుర్తించి ప్రోత్సహించడం ఆయా రాష్ట్రాల ప్రభుత్వాల బాధ్యత. ర్యాంక్‌లు, మార్కులకోసం పోటీపడే ప్రస్తుత కాలంలో ఆటలు ఆడితే పిల్లలు పాడవుతారని, చదువుల్లో వెనకబడతారనే గలిగేలా చేయాలి. గ్రామస్థాయిలో సరైన సదుపాయాలు లేకపోవడం, క్రీడలను ప్రోత్సహించేలా పరికాలు, క్రీడా సామాగ్రి లేకపోవడం, ఆడుకోవడానికి మైదానాలు లేకపోవడం వంటి కారణాల కారణంగా క్రీడారంగం వెనకబడింది. విద్యాసంస్థలు సైతం వీటిని ప్రోత్సహిం చడం లేదు. అన్ని ప్రభుత్వ శాఖలు, ప్రభుత్వరంగ సంస్థలు, ఎయిడెడ్ సంస్థల్లో క్రీడాంశాలలో ప్రతిభ కనబర్చిన క్రీడాకారులకు రిజర్వేషన్ సౌకర్యం వర్తించే విధంగా చూడాలి. ఈ క్రమంలో పాఠశాలలను బలోపేతం చేసి, ప్రైవేట్ ఫీజుల దోపిడీని అరికట్టేలా కఠినచర్యలు తీసుకోవాలి. అప్పుడే ప్రైవేట్ పెత్తనం పోగలదు. విద్యారంగం పురోగతికి ఇదే తక్షణ అవసరమని ప్రభుత్వాలు గుర్తించాలి.

# చుట్టుముడుతున్న యుద్ధాగ్ని జ్వాలలు

రష్యాతో భారత్ తన సంబంధాలు తెంచుకోవాలని చెప్పడం ద్వారా అమెరికా దాదాపుగా భారత్‌ను హెచ్చరించినట్లుగానే భావించాలి. అమెరికా వాణిజ్య కార్యదర్శి లుత్నిక్ మాటలు డొనాల్డ్ ట్రంప్ మాటలుగానే భావించాలి. రష్యా వద్ద ఆయుధాలు కొనుగోలు చేయడం వాషింగ్టన్‌ను వ్యతిరేకించడమేనన్న అమెరికా వ్యాఖ్యలు అనుచితం. అమెరికా తన ఆర్థిక దివాళాకోరుతనాన్ని ట్రేడ్ డీల్స్ ద్వారా తేటతెల్లం చేస్తున్నది. భారత్‌పై ప్రతీకార సుంకాలను విధిస్తూ ఇబ్బందిపెట్టాలని చూసిన ట్రంప్‌కు భారత్ కూడా ప్రతీకార సుంకాలతోనే గుణపాఠం నేర్పడానికి సంసిద్ధమైనది. చిరకాల మిత్రులైన భారత్– రష్యాలను విడదీయాలనే దుర్మార్గమైన ఆలోచనకు అమెరికా స్వస్తి చెప్పాలి. ఉగ్రమూకలకు స్వర్గధామమైన పాకిస్తాన్ పట్ల అమెరికా ఉదార స్వభావాన్ని ప్రదర్శించడం సిగ్గుచేటు. ఇటీవల పుతిన్– అజిత్ దోవల్ మధ్య జరిగిన సంభాషణలు అమెరికాకే కాకుండా చైనా, పాక్, బ్రిటన్‌లకు వెన్నులో వణుకు పుట్టించాయి. ఒక వైపు అమెరికా, బ్రిటన్ మరికొన్ని యూరప్ దేశాలు రష్యాకు వ్యతిరేకంగా ఉక్రెయిన్‌కు భారీగా ఆయుధాలను సరఫరా చేస్తున్నాయి. ఉగ్రవాదులను పెంచి పోషిస్తూ, భారత్‌లో మారణహోమం సృష్టిస్తున్న పాక్‌ను మందలించకుండా భారత్‌లో ఉగ్రవాద కార్యకలాపాలకు వెన్నుదన్నుగా నిలుస్తున్న పాక్‌ను ఎదిరించేందుకు రష్యాతో ఆయుధ ఒప్పందం కుదుర్చుకుంటున్న భారత్‌పై ఈర్ష్యాద్వేషాలను ప్రదర్శిస్తున్న అమెరికా వైఖరి అసమంజసం. పాక్ ఆక్రమిత కశ్మీర్ ఎంతో అందమైన ప్రాంతం. ఉగ్రవాదులతో, జిహాదీ శిక్షణలో ఎలాంటి అభివృద్ధి సాధించకుండా పిఒకె నిస్తేజంగా మారిపోయింది. పిఒకె ప్రజలకు తినడానికి తిండిలేదు. విద్య, ఉపాధి అవకాశాలు లేవు. భారత్‌లోని జమ్మూ కశ్మీర్ ఇందుకు విరుద్ధం. కశ్మీర్ ప్రజలు టూరిజంతో ఉపాధి అవకాశాలు పొందుతున్నారు. ఉగ్రవాదం వలన జీవితాలు ఎంత దుర్భరంగా మారతాయో అక్కడ ప్రజలకు అర్ధమైనది. ఆర్టికల్ 370 రద్దు తర్వాత కొంత కాలం అలజడులు చెలరేగినా అక్కడ జరుగుతున్న ఆర్థిక కార్యకలాపాలు కశ్మీర్ ప్రజల్లో మార్పును తెచ్చిన మాట కాదనలేని సత్యం. ఎవరో కొద్ది మంది చేసే పనుల వలన కశ్మీర్‌లో ఏదో జరిగిపోతుందనుకోవడం విడ్డూరం. జమ్మూకశ్మీర్‌లో జరుగుతున్న అభివృద్ధిని గమనించిన తరువాత పాక్ ఆక్రమిత కశ్మీర్ ప్రజలు కూడా భారత్‌లో విలీనం కావాలని కోరుకుంటున్నారు. జై శంకర్, యోగి ఆదిత్యనాథ్, రాజ్ నాథ్ సింగ్ వంటి వారు పిఒకె స్వాధీనం గురించి ఇదివరకే తమ అభిప్రాయాలను కుండబద్దలు గొట్టినట్టు చెప్పారు. పిఒకెను భారత్ స్వాధీనం చేసుకుంటుందా? ఇందుకు చైనా, అమెరికాలు అభ్యంతరం చెప్పి, పాక్‌కు ఆయుధాలు సరఫరా చేసి భారత్‌పై యుద్ధానికి ప్రేరేపిస్తాయా? అనే విషయం తేలాలి. రష్యా– ఉక్రెయిన్ల మధ్య గత మూడున్నర సంవత్సరాలుగా కొనసాగుతున్న యుద్ధాన్ని ఆపడం అమెరికాకు చేతకాలేదు. పైగా ట్రంప్‌ను జెలెన్స్కీ ప్రత్యక్షంగానే విమర్శించిన విషయం మరవలేం. తన మద్దతు లేకపోతే ఉక్రెయిన్ యుద్ధం చేయలేదని డాంబికాలు పలికిన అమెరికాను సవాల్ చేస్తూ, మునుపెన్నడూ లేని విధంగా రష్యాపై ఉక్రెయిన్ స్పైడర్ వెబ్ ఆపరేషన్‌ను చేపట్టి రష్యాను భయపడేలా చేసింది. రష్యాలోని కీలకమైన క్రిమియా బ్రిడ్జిని ఉక్రెయిన్ కూల్చింది. 41 యుద్ధ విమానాలు, ఒక బ్రిడ్జిని ధ్వంసం చేసి పటిష్టమైన రక్షణ వ్యవస్థ కలిగిన రష్యాకు సవాల్ విసిరిన ఉక్రెయిన్‌కు నాటో దేశాలు సహకారం అందించడం వలన జరిగే మహావిలయాన్ని ఊహించగలమా? రష్యా కూడా ఉక్రెయిన్‌కు చెందిన వందలాది మంది సైనికులను హతమార్చినట్లు ప్రకటించుకుంది. ఉక్రెయిన్ దాడులకు ప్రతీకారం తీర్చుకుంటామని రష్యా చేసిన హెచ్చరిక ఎలాంటి పరిణామాలకు దారితీస్తుందో చెప్పలేం. రష్యాకు యుద్ధంలో సహాయం చేయడానికి ఉత్తర కొరియా సంసిద్ధత వ్యక్తం చేసింది. వేలాది సైన్యం, ఆయుధాలతో కిమ్ రష్యాకు అండగా ఉండబోతున్నారు. ఉక్రెయిన్ రష్యాపై ఆకస్మికంగా దాడి చేసి ఎయిర్‌బేస్‌లను ధ్వంసం చేయడం అవాంఛనీయ పరిణామంగా భావించాలి. అహం దెబ్బతిన్న రష్యా ఉక్రెయిన్‌పై భారీ స్థాయిలో విరుచుకుపడడానికి సిదంగా ఉంది. రష్యా రిటాలియేషన్ ఏ స్థాయిలో ఉంటుందో ఊహించలేం. ఈ పరిణామాల వలన అమెరికా, నాటో దేశాలు ఉక్రెయిన్ పక్షాన నిలబడి భారీ యుద్ధానికి తెరతీసే అవకాశముంది. రష్యా– ఉక్రెయిన్ యుద్ధం ముగింపు దశకు చేరుకుందని అందరూ భావిస్తున్న తరుణంలో అనుకోని విధమైన మలుపులు తిరుగుతూ ప్రపంచాన్ని భయానకమైన వాతావరణంలోకి నెట్టింది. ఉక్రెయిన్‌పై ప్రతీకారం తీర్చుకుంటామని రష్యా అధ్యక్షుడు పుతిన్ ట్రంప్‌కు స్పష్టం చేసారు. ఎక్స్ ద్వారా ట్రంప్ ఈ విషయాన్ని తేల్చిచెప్పారు. భారత్ –రష్యా సంబంధాలను అమెరికా జీర్ణించుకోలేకపోతున్నది. భారత దేశానికి అంతర్జాతీయంగా అన్నివిధాలుగా సహకరిస్తున్న ఏకైక విశ్వసనీయమైన దేశం రష్యా. అలాంటి రష్యాకు మన దేశం ఎంతో రుణపడి ఉంది. 1971లో జరిగిన ఇండో– పాక్ యుద్ధంలో అమెరికా, బ్రిటన్ వంటి దేశాలు పాకిస్తాన్‌కు మద్దతు తెలిపినా, అప్పటి సోవియట్ యూనియన్ భారత్‌కు అన్ని విధాలా సాయంచేసి నిజమైన స్నేహానికి నిర్వచనం చెప్పింది. అప్పటి సోవియట్ యూనియన్ నుంచి నేటి రష్యా వరకు భారత్‌కు వెన్నంటి ఉన్న మిత్ర దేశంతో భారత్‌ను వేరుచేయాలని అమెరికా విఫల ప్రయత్నాలు చేస్తున్నది. ఆసియా, ఐరోపా ఖండాల్లో విస్తరించి ఉన్న రష్యా ఒకప్పటి సోవియట్ యూనియన్‌లో ఒక భాగం. కొన్ని దేశాల కుట్రల వలన, మిఖాయిల్ గోర్బచేవ్ విధానాల వలన ఎంతో ఖ్యాతి గాంచిన సోవియట్ యూనియన్ విడిపోయింది. 15 కామన్ వెల్త్ ఇండిపెండెంట్ స్టేట్స్‌లో రష్యా ఒక కీలకమైన దేశం. సోవియట్ యూనియన్ నుంచి విడిపోయిన రష్యా ఈనాటికీ మిగిలిన ప్రాంతాల కంటే అత్యధిక ఆయుధ, సైనిక బలగం గల దేశం. అప్పటి సోవియట్ యూనియన్ మాదిరిగా రష్యా కూడా ఒక అగ్రరాజ్యం. ప్రపంచంలోనే అత్యధిక విస్తీర్ణంగల దేశంగా మైదానాలతో, వ్యవసాయ భూములతో, సహజ వనరులతో తులతూగుతున్న రష్యా అంటే ఈనాటికీ కొన్ని దేశాలకు గిట్టదు. అమెరికా, బ్రిటన్ వంటి దేశాలు రష్యాకు బద్ధశత్రువులు. ఇటీవల కాలంలో రష్యాపట్ల స్నేహ వైఖరిని ప్రదర్శించినట్లు నటించిన ట్రంప్ తన దుర్బుద్ధిని చాటుకున్నారు. రష్యా కు భారత్ మరింత సన్నిహితంగా మెలగడం అమెరికాకు నచ్చడంలేదు. అమెరికాలో స్థిరపడ్డ భారతీయులు ట్రంప్ అధికారంలోకి రావడానికి కృషి చేసారు. ఎన్నికల తర్వాత అక్రమ వలసదారుల పేరుతో




భారతీయులకు సంకెళ్ళు వేసి, యుద్ధ విమానాల్లో వారిని భారత్‌కు పంపించి, ఘోరంగా అవమానించాడు. భారత్‌ను ప్రశంసిస్తూ, మోడీ తన మిత్రుడంటూనే అమెరికా అధ్యక్షుడయ్యాక ట్రంప్ భారత్‌కు వెన్నుపోటు పొడిచాడు. ట్రంప్ చేష్టలను తట్టుకోలేక అతని ఆప్తమిత్రుడైన ఎలాన్ మస్క్ కూడా ట్రంప్‌ను అభిశంసించి, గద్దె దించాలని, జెడి వాన్స్‌ను అధ్యక్ష స్థానంలో నిలబెట్టాలని ప్రయత్నించడం గమనార్హం. భారత్ విషయంలో కూడా ట్రంప్ ధోరణి సముచితంగా లేదు. ప్రపంచంలో పెద్ద ప్రజాస్వామ్య దేశంగా, అత్యధిక జనాభా గల దేశంగా భారత్ తన సార్వభౌమత్వాన్ని, సమగ్రతను కాపాడుకోవడానికి ఎంతో కృషి చేస్తున్నది. ఈ క్రమంలో రష్యా భారత్‌కు అన్ని విధాలా అండగా ఉంటున్నది. చైనా, పాకిస్తాన్, అజర్ బైజాన్, బంగ్లాదేశ్, టర్కీ వంటి దేశాలు భారత్‌పట్ల అకారణ విద్వేషాన్ని ప్రదర్శిస్తున్నాయి. ఒకప్పుడు ఇండో– చీనీ భాయ్‌భాయ్ అంటూనే 1962లో భారత్‌తో యుద్ధానికి తలపడి, భారత్ భూభాగాలను ఆక్రమించి చైనా నమ్మకద్రోహం చేసింది. టిబెట్ బౌద్ధ గురువు దలైలామాకు భారత్ ఆశ్రయమివ్వడమనే అంశంతో చైనా భారత్‌తో యుద్ధానికి దిగిందనే వాదనలో పసలేదు. భారత్ లోని ఈశాన్య ప్రాంతాన్ని తమ అధీనంలోకి తెచ్చుకోవడమే లక్ష్యంగా నాడు చైనా యుద్ధం చేసింది. చికెన్ నెక్‌గా పిలవబడుతున్న సిలిగురి కారిడార్‌ను వివాదాస్పదం చేసి ఈశాన్య భారతాన్ని మింగేయడానికి డ్రాగన్ దేశం విస్తృతంగా ప్రయత్నిస్తున్నది. భారత భూభాగాలను తమవిగా పేర్లు మార్చుకుంటూ భౌగోళిక పటాలను సృష్టిస్తున్నది. పాక్‌తో అంటకాగుతూ భారత్ సార్వభౌమత్వాన్ని ప్రశ్నిస్తున్నది. ఇక పాకిస్తాన్ విషయం వేరే చెప్పాల్సిన అవసరం లేదు. పాకిస్తాన్ స్వతంత్ర దేశంగా ఏర్పడినప్పటికీ, భారత్‌ను ఇంకా ఉగ్రవాదంతో ఇబ్బందులకు గురిచేస్తున్నది. భారత్‌లో కశ్మీర్ విలీనం రాజా హరిసింగ్ నేతృత్వంలో చట్టబద్ధంగా జరిగినా కశ్మీర్‌లోని కొంత భూభాగాన్ని పాక్ ఆక్రమించుకుంది. అదే పాక్ ఆక్రమిత కశ్మీర్. పాక్ ఆక్రమిత కశ్మీర్ కేవలం ఉగ్రవాదులకు నిలయం. ఇక్కడ నుండే ఉగ్రవాద కార్యకలాపాలను పాక్ కొనసాగిస్తూ, ఎల్‌ఒసివద్ద కాల్పులు జరుపుతూ, కవ్వింపు చర్యలకు పాల్పడుతూ, ఉగ్రవాదులను కశ్మీర్‌లోకి ప్రవేశపెట్టి, భారత్‌లో అమాయకుల ప్రాణాలను బలితీసుకుంటున్నది. పహల్గాం దారుణ మారణకాండకు ప్రతీకారంగా భారత్ ఆపరేషన్ సిందూర్ ద్వారా పాక్‌కు బుద్ధి చెప్పింది. భారత్ ఆయుధ శక్తికి బెంబేలెత్తిన పాక్ కాల్పుల విరమణకు ప్రతిపాదన చేయడంతో భారత్ తాత్కాలికంగా శాంతించింది. అయినప్పటికీ పాక్, పాక్‌కు వత్తాసు పలుకుతున్న శత్రుదేశాల కుయుక్తులనుండి దేశాన్ని కాపాడుకోవడానికి భారత్ తన మిత్రదేశమైన రష్యాతో ఆయుధాల విషయంలో సంప్రదింపులు జరుపుతున్నది. అమెరికాకు భారత్ వైఖరి నచ్చడం లేదు. రష్యా– ఉక్రెయిన్ల మధ్య యుద్ధాన్ని ఆపలేని అమెరికా తానేదో భారత్‌ను ట్రేడ్ డీల్ ద్వారా బెదిరించి, దారికి తెచ్చానని చెప్పడం విడ్డూరం. ఏదిఏమైనప్పటికీ వర్తమాన ప్రపంచం యుద్ధాల రూపంలో ఒక పెను సంక్షోభాన్ని ఎదుర్కొంటున్న మాట వాస్తవం. ప్రపంచానికి పెద్దన్నలా వ్యవహరించే అమెరికా సమస్యను మరింత జటిలం చేస్తున్నది. డొనాల్డ్ ట్రంప్ మాటలు చేష్టలు యుద్ధాలను ఆపకపోగా, ఆయుధ వ్యాపారానికి యుద్ధాలను వాడుకుంటున్న దాఖలాలు కనబడుతున్నాయి. ఐక్యరాజ్య సమితితోపాటు, బాధ్యతాయుతంగా వ్యవహరించవలసిన కొన్ని దేశాలు ప్రస్తుత యుద్ధ సంక్షోభాన్ని నివారించడానికి ఎలాంటి కృషి చేయడం లేదు. ఇజ్రాయెల్– పాలస్తీనా, రష్యా– ఉక్రెయిన్, ఇండో– పాక్‌ల మధ్య ఏర్పడిన తీవ్రమైన సంఘర్షణను తేలిగ్గా తీసుకోవడం ఆక్షేపణీయం. – సుంకవల్లి సత్తిరాజు 9704903463

# చీరలో నభా వయ్యారాలు..
## సో బ్యూటీఫుల్!



ట్రెడిషనల్ లుక్‌లో నభా నటేశ్ మెరిసిపోయింది. సోషల్ మీడియాలో షేర్ చేసిన లేటెస్ట్ ఫొటోషూట్‌లో ఆమె బంగారు రంగు చీర, ఎర్ర మెరూన్ బ్లౌజ్‌తో చక్కగా అలరిస్తోంది. అరుణోదయ కాంతుల్లో సన్నివేశాలుగా కనిపించే ఈ ఫొటోలు ఇప్పుడు అభిమానుల మనసులను గెలుచుకుంటున్నాయి. రెట్రో టచ్‌తో మిళితమైన ఈ లుక్‌తో నభా అందాలను కొత్తగా ఆవిష్కరించింది. ఓ గది మూలలో కూర్చుని పుస్తకం చదివే ఫోటో, మరోక ఫోటోలో బెడ్ పక్కన మెల్లగా తలవంచిన స్టైల్%ా% ఇలా ప్రతి క్షణాన్ని ఒక సంగీత తరంగంలా రూపొందించింది నభా. ఈ ఫొటోలు ఫోటోగ్రాఫీ పరంగానూ, స్టైలింగ్ పరంగానూ కొత్తగా అనిపిస్తున్నాయి. అంతేకాదు, ఈ లుక్‌కి బ్యాగ్రౌండ్‌లో ప్లే అయిన ఏఆర్ రెహ్మాన్ సంగీతం కలవలిసి మరింత మాయాజాలంగా చేసింది. ఈ లుక్ మాములుగా లేదు నభా నటేశ్ తెలుగులో 'ఇస్మార్ట్ శంకర' సినిమాతో హిట్ అందుకున్నా, ఆ తరువాత వరుస విజయాల్ని అందుకోలేకపోయింది. ఒకింత గ్యాప్ తర్వాత మళ్లీ 'స్వయంభు' సినిమాతో రీ ఎంట్రీ ఇస్తోంది. 'స్వయంభు'లో నిఖిల్ సరసన యాక్షన్ పీరియాడిక్ డ్రామాలో కనిపించనుంది. ఇక 'డార్లింగ్' మూవీకి సంబంధించి ఇప్పటికే గ్లామర్ షాట్స్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. నభా నటేశ్ నటనపై నమ్మకంతో పాటు, తన ఫిజికల్ లుక్స్‌పైన కూడా బాగా ఫోకస్ పెట్టింది. రెగ్యులర్‌గా జిమ్ చేస్తూ తన ఫిట్‌నెస్‌ను మెయింటైన్ చేస్తోంది. అదే సమయంలో ఫోటోషూట్ల ద్వారా సోషల్ మీడియాలో ఆకర్షణీయమైన ముద్ర వేసుకుంటోంది. తాజాగా వచ్చిన ఈ ట్రెడిషనల్ సిరీస్ కూడా ఆమె ఇమేజ్‌కి కొత్త అర్థం చేకూర్చేలా మారింది ఈ ఫోటోలపై అభిమానుల నుంచి భారీ స్పందన లభిస్తోంది. ట్రెడిషనల్ లుక్స్‌లోనూ ఎంత అందంగా కనిపించవచ్చో నభా మరోసారి నిరూపించిందంటూ, అభిమానుల నుంచి మెచ్చుకునే కామెంట్స్ వినిపిస్తున్నాయి.



# 'ఢీ' సీక్వెల్ రెడీ ?



మంచు విష్ణు 'కన్నప్ప'తో పాన్ ఇండియాలో పరిచయమవుతున్న సంగతి తెలిసిందే. ఈ సినిమా విజయం సాధిస్తే విష్ణు రేంజ్ మారిపోతుంది. తదుపరి అన్ని పాన్ ఇండియా సినిమాలే చేస్తాడు. విష్ణు ఆలోచనలన్నీ అంతర్జాతీయ రేంజ్ లోనే ఉంటాయి. 'కన్నప్ప' సక్సెస్ అయితే ఏకంగా గ్లోబల్ రేంజ్ లోనే ప్లాన్ చేసే అవకాశం ఉంటుంది. 'కన్నప్ప' షూటింగ్ అంతా న్యూజిలాండ్ లోనే చేసిన సంగతి తెలిసిందే. 'కన్నప్ప' కథకు అక్కడ లోకేషన్లు అయితే బాగుంటుందని 80 శాతం చిత్రీకరణ అక్కడే నిర్వహించారు. అదీ కన్నప్ప రేంజ్. ఇప్పటికే ప్రచారం పనులు కూడా ప్రారంభమయ్యాయి. గుంటూరులో రోడ్ షో నిర్వహించారు. భారీ ఎత్తున ప్రేక్షకులు కనిపిస్తున్నారు. ఆ సంగతి పక్కన బెడితే విష్ణు హీరోగా శ్రీనువైట్ల దర్శకత్వంలో 'ఢీ 'సీక్వెల్ చేసే ఆలోచనలో ఉన్నట్లు గతంలోనే ప్రకటించిన సంగతి తెలిసిందే. కానీ ఆ తర్వాత మళ్లీ ఈ టాపిక్ తెరపైకి రాలేదు. సీక్వెల్ విషయంలో వైట్ల కంటే విష్ణు సీరియస్ గానే ఉన్నాడు. ఢీ సక్సెస్ అవ్వడంతో సీక్వెల్ చేస్తే బాగుటుంది? అన్నది విష్ణు ఐడియానే. ఈ నేపథ్యంలో కన్నప్ప రిలీజ్ తర్వాత డీ సీక్వెల్ ఆలోచన చేసే అవకాశం ఉందా? అంటే అవుననే అనాలి. అయితే అది 'కన్నప్ప' రిజల్ట్ మీద ఆధారపడి ఉండొచ్చు. 'కన్నప్ప' సక్సెస్ అయితే విష్ణు వెంటనే ఢీ సీక్వెల్ చేసే అవకాశాలు తక్కువగా ఉంటాయి. ఎందుకంటే 'ఢీ' అనేది రీజనల్ మార్కెట్ సినిమా మాత్రమే. అది పాన్ ఇండియా కంటెంట్ కాదు. ఒకవేళ కన్నప్ప ప్రతికూల ఫలితం సాధిస్తే ఢీ సీక్వెల్ వేగంగా చేసే ఛాన్స్ ఉంటుంది. ప్రస్తుతం శ్రీను వైట్ల కూడా అవకాశాలు లేక ఖాళీగా ఉంటున్న సంగతి తెలిసిందే. ఫాం లో ఉన్నంత కాలం బాగానే కొనసాగాడు. కానీ ఆ తర్వాత చేసిన సినిమాలు సరిగ్గా ఆడ లేదు.




## బాలకృష్ణ అఖండ-2 టీజర్
# రసం బీభత్సం..!

నందమూరి బాలకృష్ణ అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న 'అఖండ 2' సినిమా టీజర్ సోమవారం విడుదలైంది. బాలకృష్ణ జన్మదినోత్సవం (జూన్ 10) సందర్భంగా చిత్ర యూనిట్ ఈ ప్రత్యేక కానుకను అభిమానులకు అందించింది. ఈ టీజర్ విడుదలైన కొద్దిసేపటికే సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది, అభిమానుల నుంచి అద్భుతమైన స్పందన వస్తోంది.టీజర్‌లో బాలకృష్ణ తనదైన శైలిలో పవర్‌ఫుల్ డైలాగ్స్‌తో అదరగొట్టారని, ఆయన లుక్ కూడా అభిమానులను విశేషంగా ఆకట్టుకుంటోందని టాక్ వినిపిస్తోంది. దీనికి తోడు, ప్రముఖ సంగీత దర్శకుడు తమన్ అందించిన నేపథ్య సంగీతం టీజర్‌కు ప్రాణం పోసిందని, గూస్‌బంప్స్ తెప్పించేలా ఉందని పలువురు ప్రశంసిస్తున్నారు. బాలకృష్ణ చెప్పిన సంభాషణలు, టీజర్‌లోని విజువల్స్ సినిమాపై అంచనాలను మరింత పెంచాయి.గతంలో బాలకృష్ణ, దర్శకుడు బోయపాటి శ్రీను కాంబినేషన్‌లో వచ్చిన 'సింహా', 'లెజెండ్', 'అఖండ' చిత్రాలు బాక్సాఫీస్ వద్ద భారీ విజయాలను అందుకున్న విషయం తెలిసిందే. ముఖ్యంగా 'అఖండ' చిత్రం సంచలన విజయం సాధించి, బాలకృష్ణ కెరీర్‌లో ఒక మైలురాయిగా నిలిచింది. ఇప్పుడు అదే విజయవంతమైన కాంబినేషన్‌లో 'అఖండ'కు సీక్వెల్‌గా 'అఖండ 2' తెరకెక్కుతుండటంతో సినిమాపై భారీ అంచనాలు నెలకొన్నాయి. ఈ చిత్రంలో సంయుక్త, ఆది పినిశెట్టి తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు.

# 'సూపర్ హీరో' చిత్రాలు..
# అప్ కమింగ్ ప్రాజెక్టులు



సూపర్ హీరో చిత్రాలకు ఎలాంటి క్రేజ్ ఉందో అందరికీ తెలిసిందే. సరిగ్గా హ్యాండిల్ చేస్తే కచ్చితంగా సినీ ప్రియులు ఓ రేంజ్ లో ఆదరిస్తారని చెప్పడంలో ఎలాంటి డౌట్ అక్కర్లేదు. ఇప్పటికే సూపర్ హీరో కాన్సెప్ట్ తో వచ్చిన వివిధ సినిమాలు నేషనల్ వైడ్ గా కూడా హిట్స్ అయ్యాయి. ఇండియన్ మూవీ లవర్స్ ను ఆకట్టుకున్నాయి. అయితే సూపర్ హీరో కాన్సెప్ట్ తో రూపొందుతున్న సినిమాలు ఇప్పుడు కొన్ని షూటింగ్స్ ను జరుపుకుంటున్నాయి. మరికొన్ని సెట్స్ పైకి త్వరలో వెళ్లనుండగా.. ఇంకా కొన్ని ప్రాజెక్టుల కోసం చర్చలు జరుగుతున్నాయి. అయితే సూపర్ కాన్సెప్ట్ తో త్వరలో ప్రేక్షకుల ముందుకు రానున్న సినిమాల గురించి ఓ సారి మనం తెలుసుకుందాం. ముందు టాలీవుడ్ సినిమాల విషయానికొస్తే.. యంగ్ హీరో తేజ సజ్జా లీడ్ రోల్ లో డైరెక్టర్ కార్తీక్ ఘట్టమనేని సూపర్ హీరో మూవీ మిరాయ్ ను తెరకెక్కిస్తున్నారు. ఇప్పటికే ఆడియన్స్ లో మంచి అంచనాలు క్రియేట్ చేసుకున్న ఆ సినిమా.. సెప్టెంబర్ 5వ తేదీన వరల్డ్ వైడ్ గా.. పాన్ ఇండియా లెవెల్ లో గ్రాండ్ గా ప్రేక్షకుల ముందుకు రానుంది. ఐకాన్ స్టార్ అల్లు అర్జున్, కోలీవుడ్ ప్రముఖ దర్శకుడు అట్లీ కాంబినేషన్ లో రూపొందుతున్న మూవీ సూపర్ హీరో కాన్సెప్ట్ తో తెరకెక్కుతోందని కొంతకాలంగా ప్రచారం జరుగుతోంది. భారీ వీఎఫ్ ఎక్స్ వర్క్ తో రూపొందనున్న ఆ సినిమా రెగ్యులర్ షూటింగ్ త్వరలోనే ప్రారంభం కానుంది. వచ్చే ఏడాది ప్రేక్షకుల ముందుకు రానుందని టాక్. మెగాస్టార్ స్టార్ చిరంజీవి, బింబిసార ఫేమ్ వశిష్ట కాంబోలో రానున్న సోషియో ఫాంటసీ మూవీ విశ్వంభర.. షూటింగ్ ను ఇప్పటికే కంప్లీట్ చేసుకుంది. ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ వర్క్స్ జరుగుతుండగా, సినిమాలో సూపర్ హీరో అంశాలు ఉన్నాయని తెలుస్తోంది. 2025 చివర్లలో మూవీ రిలీజ్ కానుందని సినీ వర్గాల్లో టాక్ వినిపిస్తోంది. టాలీవుడ్ లో వీటితోపాటు రవితేజ- మ్యాడ్ ఫేమ్ కళ్యాణ్ శంకర్ మూవీ, ప్రశాంత్ వర్మ అధీర, మహాకాళి చిత్రాలు కూడా సూపర్ హీరో కాన్సెప్ట్ తో రూపొందనున్నాయి! మరోవైపు, బాలీవుడ్ లో క్రిష్-4 సూపర్ హీరో కాన్సెప్ట్ తో తెరకెక్కుతున్న విషయం తెలిసిందే. హృతిక్ రోషన్ లీడ్ రోల్ లో నటిస్తూనే.. దర్శకత్వం వహించనున్నారు. బీ టౌన్ స్టార్ నటుడు అమీర్ ఖాన్ హీరోగా కోలీవుడ్ దర్శకుడు లోకేష్ కనగరాజ్ ఓ సూపర్ హీరో మూవీ తీయనున్నారు. వచ్చే ఏడాది ఆ సినిమా షూటింగ్ స్టార్ట్ కానుంది. శక్తిమాన్ ఫిల్మ్ అడాప్టేషన్ కూడా సూపర్ హీరో కాన్సెప్ట్ తో రానుంది. మొత్తానికి అప్ కమింగ్ సూపర్ హిట్ చిత్రాలు.. ఎలాంటి హిట్స్ అవుతాయో వేచి చూడాలి.

# నితిన్ 'తమ్ముడు'రిలీజ్ డేట్ ఫిక్స్



హీరోనితిన్ నటిస్తున్న తాజా చిత్రం 'తమ్ముడు'. డైరెక్టర్ శ్రీరామ్ వేణు తెరకెక్కిస్తున్న ఈ సినిమాలో సప్తమీ గౌడ, వర్ష బొల్లమ్మ, లయ కీలక పాత్రలు చేస్తున్నారు. తాజాగా ఈ సినిమా ట్రైలర్ గురించి మేకర్స్ అప్డేట్ ఇచ్చారు. ట్రైలర్ అనౌన్స్ మెంట్ వీడియో ను వదిలారు. అందులో ఈ నెల 11న సాయంత్రం 5 గంటలకు ట్రైలర్ విడుదల చేయనున్నట్లు తెలిపారు. దిల్ రాజు నిర్మిస్తున్న ఈ సినిమా జూలై 4 థియేటర్లలో విడుదల కానుంది. కాగా, నితిన్ లాస్ట్ మూవీ 'రాబిన్ హుడ్' తీవ్రంగా నిరాశర్చింది. చాలా రోజులుగా సరైన హిట్ లేని నితిన్.. 'రాబిన్ హుడ్' తో సూపర్ హిట్ కొట్టాలనుకున్నాడు. కానీ ఈ మూవీ ఫ్లాప్ అయ్యింది. దాంతో ఈ సారి ఎలాగైన హిట్ కొట్టి.. మళ్లీ సక్సెస్ ట్రాక్ ఎక్కాలని నితిన్ భావిస్తున్నాడు. మరి ఈ సినిమా అయినా నితిన్ కు కలిసొస్తుందో లేదో చూడాలి.

# కెరీర్ ఈ స్థాయిలో ఉందంటే అదృష్టమే: అవికా గోర్



యంగ్ హీరోయిన్ అవికా గోర్ గురించి పరిచయం అక్కర్లేదు. చిన్నారి పెళ్లికూతురు సిరియల్లో బాలనటిగా ఎంట్రీ- ఇచ్చి దేశవ్యాప్తంగా మంచి గుర్తింపు సంపాదించుకుంది. తర్వాత హీరోయిన్‌గా అన్నపూర్ణ స్టూడియోస్ నిర్మించిన 'ఉయ్యాల జంపాల' చిత్రంతో టాలీవుడ్‌కి పరిచయమైన అవికా గోర్.. అనంతరం వరుస సినిమాలు తీసినప్పటికి, హీరోయిన్‌గా బారీ స్టార్ డమ్ మాత్రం అందుకోలేకపోయింది. అయనప్పటకి ఈ అమ్మడు ఫలితం ఆశించకుండా లైన్ గా సినిమాలు సిరీస్‌లు తీస్తునే ఉంది. అయితే ఇటివల ఓ అవార్డ్ ఫంగ్షన్‌లో మాట్లాడిన అవికా కాస్త ఎమోషనల్ కామెంట్స్ చేసింది.. 'బాలికా వధు'తో మొదలైన నా కెరీర్ ఈ స్థాయికి ఎదగడం నిజంగా నా అదృష్టం. ప్రేక్షకులు ఈ రోజు నాకు ఈ స్థాయినిచ్చిన ప్రతి ఒక్కరికి నా కృతజ్ఞతలు. అధికారిక శిక్షణ లేదా చిత్ర పరిశ్రమ నేపథ్యం లేకుండానే ఈ స్టైజ్‌లో ఉన్నాను. కనీసం నాకు ఇంటి నుంచి కూడా సరైన మద్ధతు లేదు. అయినా నటిగా ఒక స్థాయికి ఎదిగినందుకు ఆనందంగా ఉంది. మంచి పాత్రలు వచ్చినప్పుడు బాధ్యతగా నటించి విజయం అందుకునేలా చేయడం ఆర్టిస్టు బాధ్యత. టె-లివిజన్ లేదా సినిమా ఏదైనా సరే నేను ఒకే విధంగా పని చేస్తాను. నేను దానిని తేలికగా తీసుకోలేను. ఎలాంటి సవాళ్లనైనా ఎదుర్కొని ఒడిదుడుకులను అధిగమించి అనుకున్న స్థాయికి చేరతానని తెలిపింది అవికా.